


చంద్రన్నతోనే.. గోదావరి!

- వరప్రదాయిని సాకారంపై రైతుల నమ్మకం
- అటకెక్కిన గోదావరి జలాల తరలింపు పథకం
- ఐదేళ్లుగా వివక్ష చూపారని సీఎం జగన్‌పై ఆగ్రహం
- సాగర్ ఆయకట్టులో సాగు సంక్షోభమైనా పట్టని పాలకులు
- 9.61 లక్షల ఎకరాలకు సాగునీటి భరోసా పథకంపై నిర్లక్ష్యం

9.61 లక్షల ఎకరాలకు సాగునీరు.. 679 చెరువులు, వందల గ్రామాలకు తాగునీరు.. సాగర్ ఆయకట్టులో తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా.. గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు తరలించేందుకు గత టీడీపీ ప్రభుత్వం ఎత్తి పోతల పథకానికి శ్రీకారం చుట్టింది. అయితే వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత వరప్రదాయిని లాంటి పథకంపై వివక్ష చూపింది. ఐదేళ్లుగా సీఎం జగన్‌మోహనరెడ్డి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా పనులు నిలిపివేశారు. పైగా వైఎస్ఆర్ పల్నాడు కరవు నివారణ పథకంగా పేరు మార్చారే కాని పనులపై దృష్టి సారించలేదు. ఈ పరిస్థితుల్లో మళ్లీ చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే గోదావరి జలాలు సాగర్ ఆయకట్టుకు వస్తాయని.. తమకు నీటి కష్టాలు తీరతాయని రైతులు, గ్రామీణులు విశ్వసిస్తున్నారు.

3,437 ఎకరాల భూసేకరణ చేయాలి

పథకం పనుల కోసం 3,437 ఎకరాల భూమి అవసరమవుతుందని అంచనా వేశారు. ఇందుకు సంబంధించిన సర్వే కూడా పూర్తి చేశారు. అమ రావతి, పెదకూరపాడు, క్రోసూరు, రాజుపాలెం మండలాల నుంచి నకరికల్లు మండలంలోని సాగర్ కుడి ప్రధాన కాలువ వరకు భూసేకరణకు రూ.955 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. భూసేకరణకు సంబంధించిన ప్రకటనను కూడా రెవెన్యూ శాఖ జారీ చేసింది. ఇందుకు నిధులు విడుదల కాకపోవడంతో ఈ ప్రక్రియ నిలిచి పోయింది. ఎత్తిపోతల పథకం పనులను రెండు ప్యాకేజీలుగా విభజించి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం అప్పగించింది. రూ.2281 కోట్లతో ఒక ప్యాకేజీ, రూ.2655 కోట్లతో రెండో ప్యాకేజీగా నిర్ణయించి ఇద్దరు కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేపట్టలేదు. ఎంతో ప్రాధాన్యం కలిగిన ఎత్తిపోతల పథకానికి నిధులు విడుదల చేయకుండా నిలిపివేయడంపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఎత్తిపోతల పథకానికి నాటి సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన శంకుస్థాపన శిలాఫలకం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

కృష్ణమ్మలో బిరబిరా పరుగులు లేవు. ఆయకట్టులో బంగారు పంటల ఆనవాళ్లు లేవు. నాగార్జునసాగర్ జలాశయంలో జలకళ లేదు. సాగునీటి కష్టాలతో ఆయకట్టు అల్లాడుతోంది. లక్షల ఎకరాల్లో రైతులు నీటి తడుల కోసం తంటాలు పడుతున్నారు. పంటల సాగు సందిగ్ధంలో పడింది. ఈ పరిస్థితిని గత టీడీపీ ప్రభుత్వం ముందస్తుగానే ఊహించి సాగర్ ఆయకట్టులో సాగు,తాగునీటి కష్టాలను శాశ్వతంగా పరిష్కరించేలా గోదావరి జలాలను తరలించే పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం సాగర్ ఆయకట్టుకు వరప్రదాయినిగా రూపొందించింది. అప్పటి సీఎం చంద్రబాబు నిధులు కేటాయించి శంకుస్థాపన కూడా చేశారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వరప్రదాయనిలాంటి పథకంపై వివక్ష చూపింది. భూ సేకరణ సహా ఇతర పనులన్నింటినీ అటకెక్కించింది. సాగర్ కుడి కాలువ ఆయకట్టుకు వరప్రదాయనిగా నిలిచే పథకంపై ప్రభుత్వం శీతకన్ను వేయడంపై పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లావాసుల్లో అసం తృప్తి వ్యక్తమవుతున్నది. ఈ పథకం పట్ల జగన్ వ్యవహరించిన తీరును అన్నదాతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఐదేళ్ల సీఎం జగన్‌మోహనరెడ్డి రూపాయి కూడా ఖర్చు చేయకుండా పనులు నిలిపివేయడంపై మండిపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే గోదావరి జలాలు సాగర్ ఆయకట్టు వస్తా యని రైతులు బలంగా విశ్వసిస్తున్నారు. ఆయనే అధికారంలోకి రావాలని అన్నదాతలు కోరు కుంటున్నారు.

ఎనిమిదేళ్లలో మూడేళ్లు కరువు

ఎనిమిదేళ్లలో మూడు సంవత్సరాలు సాగర్ ఆయకట్టులో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కుడి కాలువకు గోదావరి జలాలు అందుతాయన్న భరోసా నాలుగు జిల్లాల ప్రజల్లో సన్నగిల్లుతున్నది. గోదావరి జలాల తరలింపు పథకంతో పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో 9,61231 వేల ఎకరాలకు సాగునీరు, 679 చెరువులకు తాగునీరు అందించేలా గోదావరి జలాల ఎత్తి పోతల పథకం రూపొందించారు. పట్టిసీమ పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు సరఫరా చేస్తుండటంతో ఆ ప్రాంతంలో రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడింది. ఇదే తరహాలో సాగర్ కుడి కాలువ ఆయకట్టుకు కూడా గోదావరి జలాలతో మహర్దశ పట్టేది. కుడి కాలువ ప్రాంతానికి గోదావరి, పెన్నా అనుసంధానం పథకం పూర్తి జీవం పోస్తుంది. అయితే వైసీపీ ప్రభుత్వం ఈ పథకంపై వివక్ష చూపింది. దీంతో సాగర్ ఆయకట్టులో సాగునీటి సంక్షోభవంతో రెండేళ్లుగా పంటలు పండని పరిస్థితి నెలకొంది. అదే ఈ పథకం పూర్తి చేసి ఉంటే గోదావరి జలాలతో పంటలు పండేవని రైతుల అభిప్రాయం. ఈ ఎత్తి పోతల పథకం పూర్తి చేయటం ద్వారా రోజుకు ఏడు వేల క్యూసెక్కుల నీళ్లు కుడి కాల్వకు అందేవి. ఈ పథకం పూర్తయితే ఆయకట్టులో సాగు చిత్రం పూర్తిగా మారేదని కానీ వైసీపీ ప్రభుత్వ తీరు తమకు శాపంలా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గోదావరి జలాలు నాగార్జున సాగర్ కుడి కాల్వలో కలిసే ప్రదేశం ఇదే

పేరు మార్చి పట్టించుకోలేదు..

గోదావరి జలాల తరలింపు పథకానికి తన తండ్రి వైఎస్ఆర్ పేరు పెట్టుకోవడంలో ముఖ్యమంత్రి కాగానే జగన్ చూపిన శ్రద్ధ పథకం నిర్మాణంపై కనబరచలేదు. టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభమైన ఎత్తిపోతల పథకం పనులను జగన్ నిలిపేశారు. ఈ పథకం నిర్మాణానికి రూ.6,020 కోట్లు నిధులు కేటాయించినట్లు 2020లో ప్రభుత్వం ప్రకటించింది. అయితే నిధుల విడుదలను జగన్ ప్రభుత్వం విస్మరించింది. దీంతో భూసేకరణ నిలిచిపోయింది. పంపుహౌస్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నిలిపివేశారు. పథకం నిర్మాణానికి భూసేకరణ ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందాన మారింది. ఐదేళ్లుగా పనులు ముందుకు సాగకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబుతోనే సాకారం

గోదావరి పెన్నా నదుల అనుసంధానం ఆంధ్రప్రదేశ్ వరప్రదాయని. దశాబ్దాల కలది. ఆంధ్రప్రదేశ్ విభజనతో నీటి సంక్షోభ ప్రమాదాన్ని చంద్రబాబు ఊహించారు. విభజిత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గోదావరి పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా తొలిదశలో గోదా వరి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు తరలించాలని నిర్ణయించారు. గోదావరి జలాల తరలింపు ద్వారా సాగర్ కుడి కాల్వ ఆయకట్టులో నెలకొనే సాగు నీటి సంక్షోభానికి శాశ్వత పరిష్కారంగా గుర్తించారు. దీంతో 2018లో నకరికల్లు వద్ద గోదావరి జలాలను సాగర్‌కు తరలించే ఎత్తిపోతల పథకానికి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అయితే ప్రభుత్వం మారడంతో ఈ పథకం మూలనపడింది. పైగా ఈ పథకానికి సీఎం జగన్ తన తండ్రి పేరుతో వైఎస్ఆర్ పల్నాడు కరవు నివారణ పథకంగా మార్చారే కాని ఐదేళ్లుగా పట్టించుకోలేదు.

ఈ పరిస్థితుల్లో రానున్న ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆయన శంకుస్థాపన చేసిన పథకం పూర్తి అవుతుందని.. తమ నీటి కష్టాలు తీరతా యని ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లావాసులు ఎదురుచూస్తున్నారు.



మూతపడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ

జంపనికి ఝలక్

అమలు కాని సీఎం జగన్ హామీ ● షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఏర్పాటు కాని పరిశ్రమలు

వేమూరు, ఏప్రిల్ 20: మూతపడిన జంపని చక్కెర కార్మాగారం స్థానంలో రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ ఆధారిత పరిశ్రమను నెలకొల్పుతా.. అని స్వయంగా ముఖ్యమంత్రి హోదాలో జగన్ ఇచ్చిన హామీ నేటికి కార్యరూపం దాల్చలేదు. మాట తప్పను.. మడమ తిప్పను.. మాట ఇచ్చాడంటే చేస్తాడంతే.. అని చెప్పుకునే జగన్, ఆయన పార్టీ నాయకులు జగన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో మరిచారు. 2023లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కోసం వేమూరు నియోజకవర్గంలోని చుండూరు మండలం యడ్లపల్లి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమూరు నియోజకవర్గంలో మూతపడిన జంపని షుగర్ కార్మాగారం స్థానంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమను నెలకొల్పుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ ఫ్యాక్టరీ కార్మికులు, ఉద్యోగులకు సంబంధించిన ప్రోత్సాహకాలు వెంటనే విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. అయితే పరిశ్రమ విషయం ఇంతవరకు తేలలేదు. ఇక కార్మికులు, ఉద్యోగులకు నాలుగో వంతు మాత్రమే నిధులు విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉప్పు నీటి వల్ల పంట పొలాలకు సాగునీరు అందకుండా బీడు భూములుగా మారుతున్నాయని ఈ ప్రాంత రైతుల తలరాతలు మార్చేందుకు భట్టిప్రోలు మండలం ఓలేరు వద్ద కృష్ణానదిపై చెక్‌డ్యాం నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు చెక్‌డ్యాం ఊసే లేదు. లంక గ్రామాల్లోని జమిందారి, సొసైటీ భూములకు సంబంధించిన శాశ్వత పట్టాల పంపిణీ అసంపూర్తిగానే మిగిలింది.

వార్డెన్లు.. అప్పులపాలు

- అప్పుల ఊబిలో హాస్టళ్ల నిర్వాహకులు
- 8 నెలలుగా బిల్లులు చెల్లించని ప్రభుత్వం
- వసతి గృహాలకు రూ.20 కోట్లకుపైగా బకాయి
- బిల్లులు రాక.. అప్పులు చెల్లించలేక వార్డెన్లు సతమతం
- హాస్టళ్లకు సెలవులతో సంక్షేమాధికారులపై దుకాణదారుల ఒత్తిడి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎస్సీ వసతి గృహంలో 60 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి నెలకు ప్రభుత్వం భోజన బిల్లు కింద రూ.1400 చెల్లించాలి. ఇలా నెలకు 84,000 చెల్లించాలి. ఎనిమిది నెలలుగా బిల్లుల చెల్లింపు నిలిచిపోయింది. అంటే ఆ వసతిగృహానికి రూ.6,72,000 బిల్లు చెల్లించాలి. ఆ వసతి గృహం నిర్వహకుడు ఈ మొత్తం అప్పు చేశారు. చిల్లర కొట్టులో కూడా బాకీ పేరుకు పోయింది.

ఇదీ ఉమ్మడి గుంటూరు జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లోని పరిస్థితి. ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోయినా విద్యార్థుల ఆకలి చూడలేక వార్డెన్లు అప్పులతో సరుకులు కొనుగోలు చేసి హాస్టళ్లను ఎనిమిది నెలలుగా నిర్వహించారు. లక్షలకు లక్షలకు అప్పులు చేసి వసతి గృహాల నిర్వాహకులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఎప్పటికైనా బిల్లులు వస్తాయి దుకాణదారులకు చెల్లించవచ్చని వార్డెన్లు భావించారు. బటన్ నొక్కి లక్షల కోట్లు ప్రజలకు పంచిపెట్టానని చెబుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వసతిగృహాల బిల్లులకు మాత్రం బటన్ నొక్కలేదు. ఈ విద్యా సంవత్సరానికి మంగళవారం చివరి రోజు. దీంతో పాఠశాలలతో పాటు హాస్టళ్లకు కూడా సెలవులు. ఈ పరిస్థితుల్లో బిల్లుల మంజూరుపై వార్డెన్లలో ఆందోళన నెలకొంది. వసతి గృహాలకు సెలవులు ఇచ్చేలోపు తమ అప్పులు తీర్చాలని రుణ దాతలు వార్డెన్లపై ఒత్తిడి చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలకు రూ.20 కోట్లకు పైగా బిల్లుల బకాయిలు పేరుకు పోయాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వసతి గృహాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. ఎనిమిది నెలలుగా వసతి గృహాల బిల్లులు ప్రభుత్వం విడుదల చేయలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై జగన్‌కు ఎంత ప్రేమ ఉందో వసతి గృహాల నిర్వహణ తెలియజేస్తోంది.



నరసరావుపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం

60 శాతం నిధులు ఏమైనట్లు?

వసతి గృహాల నిర్వహణ నిధుల్లో 60 శాతం కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో బిల్లులు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని సమాచారం. వసతి గృహాలను రాష్ట్ర ప్రభుత్వం మొక్కుబడిగా నిర్వహిస్తున్నదన్న విమర్శలు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో వసతి గృహాల నిర్వాహకులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అప్పులకు వడ్డీలు పెరుగుతుండటంతో వార్డెన్లు ఆర్థిక వేతలు ఎదుర్కొంటున్నారు. కూరగాయలు, సరుకులు, గ్యాస్, పాలు అప్పులకు కొనుగోలు చేసి ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదలైన సమయంలో వాటిని వసతి గృహాల అధికారులు దుకాణదారులకు చెల్లించే వారు. అయితే సెప్టెంబరు నుంచి ఎనిమిది నెలలుగా ఆ బిల్లులు విడుదల కాలేదు. దీంతో కొన్నిప్రాంతాల్లో వార్డెన్లకు అప్పు దొరకని పరిస్థితులు కూడా నెలకొన్నాయి. అయినా అష్టకష్టాలు పడి వసతిగృహాలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థికి నెలకు రూ.2,200 ఖర్చు అవుతుంటే ప్రభుత్వం రూ. 1,400 చెల్లిస్తోంది. కూరగాయలు, నూనె, గ్యాస్ అన్నింటి ధరలు భారీగా పెరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం బడ్జెట్ పెంచకపోయినా ఎలాగోలా విద్యార్థులకు వార్డెన్లు ఆహారం అందించారు. అయినా వార్డెన్ల అవస్థలను పట్టించుకోని ప్రభుత్వం బిల్లుల మంజూరులో తాత్సారం చేస్తూ వస్తోంది. సెలవుల నేపథ్యంలో తమ బిల్లులు విడుదల చేయాలని వార్డెన్లు అభ్యర్థిస్తున్నారు.

ప్రారంభంకాని ఓవర్‌హెడ్ ట్యాంక్

- తాగునీటికి తీవ్ర ఇబ్బందుల్లో రైలుపేట వాసులు
- రూ.1.80 కోట్ల నిర్మించిన ట్యాంకును వదిలేశారు



ఉప్పరపాలెంలో టీడీపీ హయాంలో నిర్మించిన ఓవర్ హెడ్‌ట్యాంక్

బాపట్ల, ఏప్రిల్ 20: అభివృద్ధి పట్టదు.. సమస్యల పరిష్కారంపై ఆలోచనలేదు.. సరే గత ప్రభుత్వం హయాంలో నిర్మాణం పూర్తి చేసుకున్న వాటిని ప్రారంభించి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలన్న ఆలోచన కూడా వైసీపీ పాలకుల్లో లేదు. బాపట్లలోని ఉప్పరపాలెంలో ప్రారంభానికి నోచుకోని ఓవర్‌హెడ్‌ట్యాంకే ఇందుకు నిదర్శనం.బాపట్ల పట్టణంలోని రైల్వేట్రాక్ అవతల వైపు 1 నుంచి 8 వార్డుల ప్రజలు తాగునీటి సమస్యతో అల్లాడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016లో ఉప్పరపాలెంలో ఓవర్‌హెడ్‌ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాబోయే 30 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని ఓవర్‌హెడ్ ట్యాంకును డిజైన్ చేశారు. అప్పటి ఎంపీ శ్రీరామ్‌మాల్యాద్రి కృషితో సుమారు కోటి 80 లక్షల రూపాయలు వెచ్చించి ఓవర్‌హెడ్‌ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టారు. 850 కిలో లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్‌ట్యాంక్ నిర్మాణం పూర్తి చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు దీనిని ప్రారంభించాలి. అయితే ఐదేళ్లుగా దీని గురించి పట్టించుకోలేదు. 8వార్డుల ప్రజల తాగునీటి సమస్యతో అల్లాడుతున్నా పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వీడలేదు. నిర్మాణం పూర్తి అయిన ఓవర్‌హెడ్ ట్యాంక్ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ ప్రాంగణం మందుబాబులకు అడ్డాగా మారింది. అయినా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటంలేదు. ఓవర్‌హెడ్ ట్యాంక్ ప్రారంభానికి నోచుకోకపోవటం వల్ల చివరి ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో అనేక అవాంతరాలు తలెత్తుతున్నాయి. తాగునీటి పైపులకు తాత్కాలిక మరమ్మతులు చేసే అధికారులకు ఓవర్‌హెడ్‌ట్యాంక్‌ను ప్రారంభించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆలోచన చేయకపోవడంపై ప్రజలు మండి పడుతున్నారు.

మెయిన్ పైప్‌లైన్ పనులు పెండింగ్

అమృత్ 2.0 స్కీమ్ కింద రూ.20 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధుల్లో రూ.15 కోట్లు పట్టణంలోని నీటి సమస్య పరిష్కారానికి రూ.5 కోట్లు జగనన్నకాలనీల్లో తాగునీటి సరఫరాకు కేటాయించారు. ఈ నిధుల్లో రూ.కోటితో ఉప్పరపాలెం ఓవర్‌హెడ్‌ట్యాంక్‌కు మెయిన్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నా అది కార్యరూపం దాల్చలేదు. ట్యాంకును ఈ వేసవిలో ప్రారంభించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని రైలుపేటవాసులు కోరుతున్నారు.

చీరాలలో.. త్రిముఖ పోటీ

- నామినేషన్లకు ముహూర్తాలు ఖరారు
- రేపు చీరాల రానున్న పీసీసీ చీఫ్ షర్మిల

చీరాల, ఏప్రిల్ 20: చీరాలలో వివిధ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులు ఎంత మంది నామినేషన్లు దాఖలు చేసినా అంతిమంగా మూడు ప్రధాన పార్టీల (టీడీపీ కూటమి, వైసీపీ, కాంగ్రెస్) మధ్య త్రిముఖ పోటీ ఏర్పడనుంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్, వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేశ్ నామినేషన్లు వేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కూటమి అభ్యర్థి కొండయ్య తరపున ఆయన కుమారుడు గౌరీఅమర్‌నాథ్ తొలి సెట్ నామినేషన్ పత్రాలను శుక్రవారం దాఖలు చేశారు. పూర్తి బలనిరూపణతో ఈ నెల 24న ఎంఎం కొండయ్య మరో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఈ పరిస్థితుల్లో టీడీపీలో భిన్నస్వరాల వినిపించేవారు ఏకతాటి పైకి వస్తున్నారు. దీంతో టీడీపీలో రోజు రోజుకు జోష్ పెరుగుతోంది. జనసేన, బీజేపీ శ్రేణులు కూడా కొండయ్య గెలుపు కోసం క్షేత్రస్థాయి నుంచి ముందడుగు వేస్తున్నారు.

నేడు బీఫాం అందుకోనున్న కొండయ్య

ఈ నెల 24న టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కొండయ్య నామినేషన్ దాఖలు చేయనున్నారు. అందులో భాగంగా ముందస్తుగా ఆదివారం టీడీపీ అధినేత చంద్రబాబు నుంచి కొండయ్య బీఫాం అందుకోనున్నారు.

రేపు పీసీసీ చీఫ్ షర్మిల చీరాల రాక

మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరడం, ఆ పార్టీ తరపున నామినేషన్ వేయడం లాంఛనప్రాయమే. ఇప్పటికే ఆమంచి పీసీసీ చీఫ్ షర్మిలను కలసి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల చీరాల రానున్నారు. ఈ సందర్భంగా జరిగే సభలో ఆమంచి పార్టీలో చేరతారని ఆమంచి కార్యాలయ వర్గాలు పేర్కొంటున్నాయి. అదే రోజు బీఫాం అందుకుని 23న నామినేషన్ వేస్తారని చెప్తున్నారు.

25న వెంకటేశ్ నామినేషన్

వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేశ్ ఈ నెల 25న బలనిరూపణతో నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు సమాచారం. ఇక ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు కూడా గణనీయమైన సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసేలా కనిపిస్తోంది. కొందరు ఇటు నుంచి అటు అటు నుంచి ఇటు కప్పదాట్లు వేస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల బలాబలాలపై రాజకీయ వర్గాల్లో రోజుకో విధమైన చర్చ సాగుతోంది.

పెమ్మసానిని దూషించిన వ్యక్తిని
తక్షణమే అరెస్టు చేయాలి

- మేడికొండూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేయాలని టీడీపీ నేతల డిమాండ్


పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

మేడికొండూరు ఏప్రిల్20: గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠినచర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ పెమ్మసానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి మేడికొండూరు మండలం మంగళగిరిపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకమై శనివారం రాత్రి మేడికొండూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని కేసు నమోదు చేయాలని ఆందోళన చేశారు. దూషణకు పాల్పడి యువకుడు మంగళగిరిపాడుకు చెందిన వ్యక్తి కావున మేడికొండూరు పోలీసులు ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేయాలని వారు కోరారు. అయితే ఘటన జరిగింది గుంటూరు నగరంలో కనుక అక్కడి స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సీఐ దార్ల జయకుమార్ తెలుగుదేశం నాయకులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న వారిలో ఎక్కువశాతం మంది మంగళగిరిపాడుకు చెందిన ముస్లిం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. వారితోపాటు గుంటూరు పార్లమెంట్ టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఘని, మాజీ జడ్పీటీసీ గుంటుపల్లి సాంబశివరావు, మాజీ ఎంపీపీ మొక్కల సుబ్బారావు తదితరులు ఉన్నారు. కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్కువమంది పోలీస్ స్టేషన్ గుమికూడదని పోలీసులు తెలియజేయడంతో వాళ్లంతా గుంటూరులో ఫిర్యాదు చేసేందుకు వెళతామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ సహేతుక విమర్శలు చేయవచ్చునని, దూషణకు పాల్పడడం సరైంది కాదని హితవు చెప్పారు. వైసీపీ నాయకులు వెనుక ఉండి ఇటువంటి వాఖ్యలు చేయిస్తున్నారని వారు ఆరోపించారు.

చంపుతానని పెమ్మసానికి బెదిరింపులు : యువకుడిపై కేసు

గుంటూరు, ఏప్రిల్ 20 : గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంపుతానని బెదిరించిన మేడికొండూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన ఆలీ, మరికొందరు యువకులపై పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదయింది. శనివారం గుంటూరు పశ్చిమ వైసిపి అభ్యర్థి విడుదల రజిని నామినేషన్ దాఖలు సందర్భంగా జరిగిన ర్యాలీలో మేడికొండూరు మండలం తురకపాలెం గ్రామం నుంచి ఆలీతో పాటు అనేకమంది యువకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ యూట్యూబ్ ఛానల్ తో ఆలీ మాట్లాడుతూ జగన్ మళ్ళీ సీఎం అవుతారని, ఆయన సీఎం కాగానే గుంటూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంపేస్తానని హెచ్చరించాడు. ఇటీవల అతని ఎన్నికల ప్రచారంలో సద్దాం హుస్సేన్ పట్ల ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని అందుకు నిరసనగా పెమ్మసానిని చంపేస్తానని తీవ్ర స్థాయిలో బెదిరించాడు. అంతేగాక టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పైన ఆలీ అనుచితంగా వ్యాఖ్యలు చేశాడు. పవన్ కళ్యాణ్ ను కూడా చంపుతానని బెదిరించాడు. అయితే సద్దాం హుస్సేన్ పట్ల తాను చేసిన వ్యాఖ్యలపై డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వెంటనే క్షమాపణ చెప్పారు. అయినప్పటికీ కేవలం రాజకీయ దురుద్దేశంతో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంపాలని ప్రయత్నం జరుగుతున్నట్లు కొబాల్డ్‌పేటకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పఠాన్ హజ్మతుల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు పలు సెక్షన్‌ల కింద ఆలీపై కేసు నమోదు చేశారు. న్యాయ సలహా అనంతరం పలు సెక్షన్లు చేర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.

టీడీపీలోకి వెయ్యి కుటుంబాలు చేరిక

- వైసీపీని వీడి భారీగా వలసలు..
- పసుపు కండువాలు కప్పి ఆహ్వానించిన యరపతినేని


టీడీపీలో చేరిన జానపాడు సర్పంచ్ మర్యాదరావుతో యరపతినేని

పిడుగురాళ్ల, ఏప్రిల్ 20: గురజాల నియోజకవర్గంలో టీడీపీలోకి భారీగా వలసల వరదలా జరుగుతున్నాయి. శనివారం పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి మండలాలకు చెందిన వారే కాకుండా గురజాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, ప్రస్తుత సర్పంచ్‌లు, సొసైటీ ఛైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు పిడుగురాళ్లలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావును కలిసి మద్దతు తెలిపారు. అనంతరం టీడీపీలో చేరిన వారందరికీ యరపతినేని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జానపాడు సర్పంచ్ తాళ్లపోగు మర్యాదరావు, సొసైటీ ఛైర్మన్ వున్నం శ్రీను, మాజీ ఉపసర్పంచ్ తాళ్లపోగు గంగాధర్, యూత్ లీడర్లు జగదీష్, దిలీప్, ముసలయ్య, సాతులూరి పెదశ్రీనుతో పాటు మరో 120 కుటుంబాలకు పైగా టీడీపీలో చేరారు. అదేవిధంగా వీరాపురం గ్రామానికి చెందిన జనసేన సర్పంచ్ అభ్యర్థి కాశిక బుల్లయ్య, నీలంశెట్టి రాజా, పర్చూరి రవీంద్రబాబు, గుమ్మడి మురళీ, సైదులు, మరో 25 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. మాచవరం మండలంలోని రేగులగడ్డకు చెందిన ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు చెందిన బత్తుల ఏసయ్య, ఉప్పాళ్ల నరసింహారావు, వప్పుల ప్రభాకర్, సింగడాల వెంకట్రామయ్యతో పాటు మరో 20 కుటుంబాల వారు టీడీపీలో చేరటం జరిగింది. గోవిందాపురంలోని వివిధ సామాజికవర్గాలకు చెందిన తలారి సైదయ్య, సోమరాజు వెంకటేశ్వర్లు, కాశయ్య, తాళ్లూరి నిత్యానందచారితో పాటు మరికొందరు టీడీపీలో చేరారు. పిడుగురాళ్ల పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు అలపర్తి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చల్లగుండ్ల సంతోషరావు, కందుకూరి దావీదు, పత్రా ఏసుదానం, గద్దల తిరుపతయ్య, పసుపులేటి విజయకుమార్, మందా స్వామి, రాజేష్‌తో పాటు మరో 200 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరటం జరిగింది. గురజాల మండలం జంగమహేశ్వరపురం, చర్లగుడిపాడు, గంగవరం, మాడుగుల, సమాధానంపేట, గురజాల పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 250 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయా కార్యక్రమాలలో జడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, వున్నం నరసింహారావు, డాక్టర్ వున్నం నాగమల్లిఖార్జునరావు, వున్నం వెంకటరావు, వున్నం శ్రీను, పసుపులేటి నరసింహారావు, యర్నాన రామకృష్ణ, ముప్పాళ్ల సాంబయ్య, పాండురంగ శ్రీను, తురకా వీరస్వామి, సయ్యద్ అమీర్‌అలి, షేక్ బాబావలి, తదితరులు పాల్గొన్నారు.


కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో చేరిన వైసీపీ కౌన్సిలర్ శ్రీనివాసరావు

టీడీపీలోకి వైసీపీ కౌన్సిలర్

- పార్టీలోకి ఆహ్వానించిన కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి ఏప్రిల్ 20: పట్టణంలోని 19వ వార్డుకు చెందిన వైసీపీ కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు శనివారం సాయంత్రం టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయనకు కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మరికొంతమంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు యెలినేడి రామస్వామి ఆతుకూరి నాగేశ్వరరావు, నూర్‌బాషా జానీబాబు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరవకట్టలో కార్డెన్ సెర్చ్

- 60 మోటారు సైకిళ్ళు.. మూడు ఆటోలు స్వాధీనం
- అదుపులో ముగ్గురు రౌడీషీటర్లు


తనిఖీ చేస్తున్న సీఐ కృష్ణారెడ్డి

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 20: త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పట్టణంలోని వరవకట్టలో ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ నేతృత్వంలో శనివారం తెల్లవారు జామున 4:30 గంటల నుంచి ఉదయం 7:30 గంటల వరకు మొదటి పట్టణ పోలీసు స్టేషన్ పక్కన గల వరవకట్టకు నాలుగు మూలల పోలీసులు గుమ్మికూడి జల్లెడ పట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 60 మోటారు సైకిళ్ళు, మూడు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షేక్ కాలేషా వలి ఎలియాస్ వరవకట్టబాబు, షేక్ సుభానీ, ఎలియాస్ బ్లాకీ, షేక్ సుభానీ అలియాస్ సమోసాలను అదుపులోకి తీసుకున్నట్లు మొదటి పట్టణ సీఐ సీహెచ్ కృష్ణారెడ్డి తెలిపారు. తనిఖీల్లో రెండవ పట్టణ సీఐ భాస్కర్, రూరల్ సీఐ మల్లిఖార్జునరావు, ఎస్ఐలు మణికృష్ణ, సతీష్, అశోక్, రోశయ్య, బీఎస్ఎఫ్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

రాజధాని విచ్ఛిన్నకారులను ఓడించండి

- 1586వ రోజుకు ఆందోళనలు ..


వెంకటపాలెం శిబిరంలో మహిళల నిరసన

తుళ్ళూరు, ఏప్రిల్ 20: రాజధాని అమరావతి అభివృద్ధిని విస్మరించి, విచ్ఛిన్నానికి పాల్పడిన వైసీపీని ఓడించాలని 33 వేల ఎకరాల భూములు త్యాగంచేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1586వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుండి వారు మాట్లాడుతూ.. రాష్ట్ర రాజధానిని నిర్వీర్యంచేసిన వారిని ఓడించటమే ధ్యేయంగా ప్రజలున్నారని రైతులు స్పష్టంచేశారు. జగన్‌రెడ్డి ఆడుతున్న డ్రామాలను ప్రజలు నమ్మవద్దని విన్నవించారు. అమరావతి నాశనం చేయటమే ఐదేళ్ల పాలనంతా సరిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు నిరసనలు కొనసాగాయి.




ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న వలంటీర్ దుర్గా, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి

ఎన్నికల ప్రచారంలో వలంటీరు

వినుకొండటౌన్, ఏప్రిల్ 20: పట్టణంలోని 14వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో అంగన్‌వాడీ కార్యకర్త కొలకలూరి జ్యోతితోపాటు వలంటీర్ పందుల దుర్గ ఎమ్మెల్యేతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఇదే తరహాలో 14వ వార్డులో అంగన్‌వాడీ కార్యకర్తతోపాటు వలంటీర్ ప్రచారంలో పాల్గొని ఏకంగా బ్రహ్మనాయుడుకు శాలువాలతో సత్కరించిన దృశ్యాలను తెలుగుదేశంపార్టీ నాయకులు రిటర్నింగ్ అధికారి సుబ్బారావుకు చూపి ఫిర్యాదు చేశారు.

వల్లభాపురంలో మద్యం పట్టివేత


మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

కొల్లిపర, ఏప్రిల్ 20 : మండల పరిధిలోని వల్లభాపురంలో అక్రమంగా నిల్వవుంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెనాలి సెబ్ సీఐ వెంకటాచలం తెలిపారు. వల్లభాపురంకు చెందిన దొంతిరెడ్డి రామిరెడ్డి ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 80 బాటిల్స్ మద్యాన్ని శనివారం రాత్రి 9.30గంటల సమయంలో ఆకస్మిక దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈదాడుల్లో వల్లభాపురం చెందిన దొంతిరెడ్డి రామిరెడ్డి, అత్తలూరివారిపాలెంకు చెందిన దర్శి నాగరాజు, దర్శి రవితేజలను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో మరో నిందితుడు ప్రభుత్వం మద్యం షాపు సేల్స్‌మేన్ యడ్ల సునీల్‌ను అదుపులోకి తీసుకోవాల్సి ఉందని ఆయన తెలిపారు. వీరిపై కేసునమోదు చేసినట్లు సీఐ తెలియజేశారు. అదే విధంగా వల్లభాపురంలో కూసం కృష్ణారెడ్డి ఇంటి వద్ద 5లీటర్లు మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కొల్లిపర ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు.

కమ్యూనిటీ స్థలాన్ని ఆక్రమించారు

- ఎమ్మెల్యే సుచరిత వద్ద వాపోయిన బూర్ల కాలనీ వాసులు

తాడికొండ, ఏప్రిల్ 20: తాడికొండలోని కొంత మంది వైసీపీ నాయకులు కమ్యూనిటీ స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే మేకతోటి సుచరిత వద్ద వాపోయారు. శనివారం రాత్రి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకతోటి సుచరిత ఎన్నికల ప్రచారంకు తాడికొండలోని బూర్ల కాలనీకి వచ్చారు. ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న క్రమంలో కాలనీలోని కొంతమంది మహిళలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసిందని అప్పటి నుంచి ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నామని పేర్కొన్నారు. కాలనీలో 16 సెంట్ల కమ్యూనిటి స్థలాన్ని కాలనీవాసులు అవసరాలకు వదిలి పెట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలోని కొంతమంది వైసీపీ నాయకులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కమ్యూనిటి స్థలానికి పట్టాలు పుట్టించుకున్నారని వాపోయారు. ప్రశ్నించే వారిపై దాడులకు దగుతూ కేసులు పెడుతూ కోర్టుల చుట్టు తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిటి స్థలాన్ని కాపాడి అభివృద్ధి చేయాలని కాలనీవాసులు వేడుకున్నారు. కమ్యూనిటీ స్థలంపై ఎమ్మెల్యేకు వివరిస్తున్న క్రమంలో మండల వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి కాలనీవాసులు చెప్పింది వాస్తమని చెప్పారు. సానుకూలంగా స్పందించిన సుచరిత అధికారంలోకి రాగానే కాలనీ వాసుల ఇష్టా ప్రకారం స్థలాన్ని అభివృద్ధి చేస్తామని హమీ ఇచ్చారు.

కుడికాలువలో ఇద్దరు యువకుల గల్లంతు

- ప్రమాదం నుంచి బయటపడ్డ బాలిక
- జన్మదిన వేడుకలకు వచ్చి సరదాగా సెల్ఫీ దిగుతుండగా ఘటన

దుర్గి, ఏప్రిల్ 20: పుట్టినరోజు వేడుకలు జరుపుకొని సాయంత్రం సరదాగా నాగార్జున సాగర్ కుడి కాలువ వంతెనపై సెల్ఫీలు దిగుతూ జారిపడి ఇరువురు యువకులు గల్లంతైనఘటన అడిగొప్పుల వద్ద శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని అడిగొప్పుల గ్రామంలో సచివాలయం - 2లో ఎంఎల్‌హెచ్‌పీగా విధులు నిర్వహిస్తున్న మస్తాన్‌బి కుమారుడు సొహెల్ (16), కుమార్తె అస్మద్‌తబస్సున్, వీరి స్నేహితుడు గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన ఎస్‌కే యూసఫ్ (16)లు శనివారం అడిగొప్పులకు చేరుకున్నారు. సొహెల్ పుట్టినరోజు సందర్భంగా మస్తాన్‌బి గృహంలో కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. సాయంత్రం వేళ కుటుంబసమేతంగా కుడి కాలువ వద్దకు చేరుకున్నారు. అక్కడ బ్రిడ్జిపై సెల్ఫీలు దిగుతూ ప్రమాద వశాత్తు సొహెల్, యూసఫ్, అస్మద్‌తభుస్సున్‌లు కుడికాలువలో పడిపో యారు. గమనించిన తల్లి మస్తాన్‌బి స్థానికులతో కలిసి కుమార్తె అస్మద్‌తభుస్సున్‌ను నీటిని నుంచి బయటకు లాగి ఒడ్డుకు చేర్చారు. అప్పటికే సొహెల్, అతని స్నేహితుడు యూసఫ్‌లు నీటిప్రవాహంలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. సీఐ చిన మల్లయ్య అక్కడకు చేరుకొని గత ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. కాగా పుట్టిన రోజున తన కళ్లముందే కుమారుడు, అతని స్నేహితుడు గల్లంతు కావడంతో తల్లి మస్తాన్‌బి రోదన మిన్నంటింది.

అనిల్‌యాదవ్‌ను బలిపశువు చేసిన జగన్

- ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దుర్గి, ఏప్రిల్ 20: అనిల్‌కుమార్ యాదవ్‌ను జగన్‌మోహన్‌రెడ్డి బలిపశువును చేసి, గెలవలేని నరసరావుపేట సీటును కేటాయించారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రమైన దుర్గి షాదీఖానాలో బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన కుటుంబానికి అనేక పదవులిచ్చి ఆదుకున్నప్పటికీ బీసీలకు తాను ద్రోహం చేస్తున్నానని అనిల్‌కుమార్ యాదవ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. 1994 నుంచి ప్రత్యక్షంగా రాజకీయాల్లో ఉన్నానని, తనకు పదవులు కొత్తేమీ కాదని, కాంగ్రెస్ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి రాజశేఖరరెడ్డి తనను పిలిచి మరీ గురజాల శాసనసభ అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. 1985 నుంచి రెండు దఫాలుగా గురజాల శాసనసభ్యునిగా ఉన్నానని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి గురజాల శాసనసభ అభ్యర్థిగా ప్రకటిస్తూ పార్టీలో తనకు పెద్దపీట వేస్తానని హామీనిచ్చారని, ఎమ్మెల్సీ పదవి ఇస్తూ నియోజకర్గంలో తన మాట చెల్లకుండా చేశారని అన్నారు. సొంత కార్యకర్తలకు, నేతలకు అన్యాయం జరుగుతుంటే ఎన్నిమార్లు కాసు మహేష్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిల దృష్టికి తాను తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. సొంత పార్టీ నేతలే తనను అవమానించారని అన్నారు. రెడ్డి కుటుంబాలు ఎన్ని పదవులైనా చేయొచ్చు గానీ బీసీ కుటుంబాల్లో అర్హత ఉన్న నేతలు ఏ పదవీ చేయకూడదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం బీసీలపై పెట్టిన అక్రమ కేసులను టీడీపీ అధికారంలోకి రాగానే తొలగించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి సింగు నాగేశ్వరరావు, మున్నా రాంబాబు, గోళ్ల సురేష్, జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షుడు తోటకూర శ్రీను, రుద్రాల రవి, బీజేపీ మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు, ఎలీషాబాబు, షేక్ అల్లాబాషా, మాబాషా, బీసీ నేతలు పాల్గొన్నారు.

వైసీపీ నేత నుంచి మద్యం బాటిళ్ల స్వాధీనం

నాదెండ్ల, ఏప్రిల్ 20 : మండలంలోని తూబాడు గ్రామానికి చెందిన వైసీపీ నేత కాసు చిన్నపరెడ్డి అనే వ్యక్తి నుంచి 160 మద్యం బాటిళ్ళను శుక్రవారం రాత్రి ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మోటారు బైక్ పై నాదెండ్ల నుంచి తూబాడు తీసుకు వెళ్తుండగా జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఈబీ ఎస్ఐ బీ శశికుమార్ దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాసు చిన్నపరెడ్డిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

అమర్‌నాథ్ యాత్రికులకు
వైద్య పరీక్షలు

గుంటూరు (మెడికల్), ఏప్రిల్ 20: ఈ ఏడాది జిల్లా నుంచి అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో ప్రతి మంగళ, గురు వారాల్లో వైద్యపరీక్షలు నిర్వహించి మెడికల్ సర్టిఫికెట్లు జారీ చేస్తామని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సుధీర్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రకు వెళ్లేందుకు 13 నుంచి 75 ఏళ్లలోపు వరకు మాత్రమే అర్హులని ఆయన తెలిపారు. వైద్యపరీక్షల కోసం వచ్చే యాత్రికులు తమ వెంట రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అమర్‌నాథ్ యాత్ర మెడికల్ సర్టిఫికెట్ నమూనా, వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఆయన సూచించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

- ఇద్దరు యువకులు దుర్మరణం .. ఒకరికి గాయాలు

గుంటూరు, ఏప్రిల్ 20 : స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్ద పలుకులూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. నల్లపాడు సీఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపలకలూరుకు చెందిన ఖలియులుద్దీన్, సిద్ధిక్, జానీబాషలు శుక్రవారం రాత్రి గుంటూరు వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. అదే సమయంలో గుంటూరు వైపు నుంచి పెదపలకలూరు వైపు వెళ్తున్న కారు జేఎల్ఈ సినిమాస్ ఎదురుగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఆ తర్వాత మరో ఆటోనూ ఢీ కొట్టింది. ఆటో పక్కనే ఉన్న డ్రైనేజీలో పడింది. ఈ ప్రమాదంలో ఖలిలుద్దీన్ ఘటనాస్థలంలోని మృతి చెందగా సిద్ధిక్, జానీబాషాలను జీజీహెచ్‌కు తరలించారు చికిత్సపొందుతూ సిద్ధిక్ కన్నుమూశాడు. జానీ భాష రెండు కాళ్లు విరిగాయి. జానీబాషా తండ్రి షేక్ సుభానీ ఫిర్యాదు మేరకు నల్లపాడు సీఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.97
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00



రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీధర్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వేగేశన హరికుమారి

టీడీపీ అభ్యర్థిగా హరికుమారి నామినేషన్ దాఖలు

బాపట్ల, ఏప్రిల్ 20 : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వేగేశన హరికుమారి నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం వేగేశన నరేంద్రవర్మ తరుపున మొదటిసెట్ నామినేషన్ పత్రాలు అందజేసిన ఆమె శనివారం తాను కూడా నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాసరావు, భీమా లీలాకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులుగా ఉప్పాల మురళీగౌడ్, కొచ్చెర వినయ్‌రాజులు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం శనివారం మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ సీహెచ్ శ్రీధర్ తెలిపారు.

మాదిగలను మోసం చేసిన జగన్‌ను ఓడించాలి

● ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి

బాపట్ల, ఏప్రిల్ 20 : మాదిగలను మోసం చేసిన జగన్‌ను చిత్తుగా ఓడించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మను శనివారం ఆయన కలిసి మద్దతు తెలిపారు. చంద్రబాబునాయుడు గెలుపు మాదిగల గెలుపు అన్నారు. ఇటీవల కాలంలో ఎమ్మార్పీఎస్ అధినాయకుడు మందకృష్ణమాదిగ ప్రతినిధుల బృందం చంద్రబాబును కలిసి పలు డిమాండ్లు తెలియజేయటం జరిగిందన్నారు. వర్గీకరణపై సహకరించాలన్నదే ప్రధానమైన డిమాండ్ అని, ఈ విషయంపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థులకు 175 నియోజకవర్గాలలో ఎమ్మార్పీఎస్ మద్దతు తెలియజేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుడం గుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ, బాపట్ల అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వేమవరపు విజయ్‌కుమార్, తాళ్ళూరి రాజేష్ మాదిగ, దూపాటి వెంకటేష్, సాయి రవి, అబ్రహం, నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

23న వేగేశన నరేంద్రవర్మ నామినేషన్ కార్యక్రమం

పిట్టలవానిపాలెం,ఏప్రిల్ 20 : బాపట్ల నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఈనెల 23న నామినేషన్ సందర్భంగా పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారని పిట్టలవానిపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు ఎండి అఫ్జల్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటిలు సంయుక్తంగా తెలిపారు. అనంతరం మండలంలోని అల్లూరు, అలకాపురం, ఖాజీపాలెం, జీఎస్‌పాలెం, పిట్టలవానిపాలెం, చందోలు, రెడ్డిపాలెం గ్రామాల మీదగా నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ కార్యక్రమానికి బాపట్లకు చేరుకుంటారని వారు తెలిపారు.

కూటమికి బీసీ సంక్షేమ సంఘం మద్దతు : కేశన శంకరరావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కేశన శంకరరావు, నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 20 : టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మకి ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం మద్దతు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు తెలిపారు. వేగేశన ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, బీసీ సంక్షేమసంఘ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ సామాజిక న్యాయం చేస్తామంటున్న వైసీపీ పాలకులకు అసలు సామాజిక న్యాయం అనే మాటకు అర్థం తెలుసా అని ప్రశ్నించారు? విద్య, వైద్యం ఉచితంగా అందివ్వాలని, అలాంటివి లేకుండా తాయిళాలు ఇచ్చుకుంటూపోతూ దానికి సంక్షేమం అనే పేరు పెట్టటం తగదని మండిపడ్డారు. సంఘయువజన అధ్యక్షులు క్రాంతికుమార్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం గురించి ఎమ్మెల్యే కోన రఘుపతి దగ్గరకెళ్ళి మాట్లాడితే వ్యంగ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. ఎమ్మె ల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉన్న బీసీల అభ్యున్నతికి కూటమి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్, జిల్లా న్యాయ సలహాదారులు అంగలకుదురు నటరాజన్, జిల్లా కార్యదర్శులు ఎస్ఎస్‌పి రాజు, మారం రవికుమార్, మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ, యువజన అధ్యక్షులు గోపినాథ్ పాల్గొన్నారు.

అనగానికి అండగా నిలుస్తాం : కేసన

రేపల్లె, ఏప్రిల్ 20: రేపల్లెలో అనగాని సత్యప్రసాద్ విజయానికి సంఘం ఆధ్వర్యంలో బీసీ కులాలన్నీ సహకరిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. శనివారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి నా ఎస్సీ, ఎస్టీ, బీసీలంటూ ఆర్భాటంగా ప్రకటన చేసి వారిపై దాడులు చేయడంతో పాటు వారి నిధులన్నీ పక్కకు మళ్ళించారన్నారు. ఏపీ బీసీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్ పేరం జయశీలరావు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, ప్రకృతి విధ్వంసం పెద్దఎత్తున జరిగాయన్నారు.

సెబ్‌స్టేషన్ పనితీరును పరిశీలించిన నోడల్ డిప్యూటీ కమిషనర్

బాపట్ల, ఏప్రిల్ 20 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆదేశాల మేరకు నోడల్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంతనాగరాజు శనివారం బాపట్ల సెబ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పని తీరును సమీక్షించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు గురించి గ్రామాలలో, అనుమానిత ప్రదేశాలలో చేసిన దాడులు గురించి సమీక్షించి తగుసూచనలు చేశారు. నాన్‌డ్యూటీ పైడ్ లిక్కర్, నాటుసారా, అనధికార మద్యం విక్రయాలు, అక్రమ మద్యం నిల్వల గోదాంల సమాచారం సేకరించి దాడులు జరపాలని సూచించారు. దీనికి సంబంధించిన పాత ముద్దాయిలను బైండోవర్ చేయటం, వారిపై తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పెండింగ్ వాహనాలను త్వరితగతిన డిస్పోజల్ చేయాలన్నారు. రాబోవు ఎన్నికల సందర్భంగా మద్యం ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరుపుటకు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా

● అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్

బాపట్ల, ఏప్రిల్ 20 : స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా కొనసాగుతుందని అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను శనివారం ఆయన తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసిన భవనాలు, పరిసరప్రాంతాలు, రాకపోకలకు అవసరమైన మార్గాలను రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో పరిశీలించటం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా రిసెప్షన్‌సెంటర్ ఏర్పాటు చేయటం, ఎలక్షన్ అనంతరం ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం బాక్స్‌లను ఏవిధం గా జాగ్రత్త చేయాలి, స్ట్రాంగ్‌రూమ్‌ల చుట్టూ ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోవాలి, స్ట్రాంగ్‌రూమ్‌లోకి ఈవీఎం బాక్స్‌లు తీసుకొచ్చే బస్సులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏవిధమైన చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై పరిశీలించినట్లు తెలిపారు. డీఎస్పీ మురళీకృష్ణ, రూరల్ సీఐ వైశ్రీహరి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఇన్‌చార్జి ఎంపీపీ

పిట్టలవానిపాలెం,ఏప్రిల్ 20: గ్రామాలలో వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని పిట్టలవానిపాలెం మండల ప్రజాపరిషత్ ఇన్‌చార్జి ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్కడ జరిగిన సమావేశానికి ఎంపీడీవో బీవీ రమణమూర్తి అధ్యక్షత వహించారు. అదేవిధంగా గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం సక్రమంగా ఉండే విధంగా సంబంధిత శాఖల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కె.పద్మజ, ఉప ఎంపీపీ చేబ్రోలు కృపానందం, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

శేషవాహనంపై ఊరేగిన జనార్దనస్వామి

కర్లపాలెం, ఏప్రిల్ 20 : కర్లపాలెంలోని అగ్రహారంలో ఉన్న శ్రీ జనార్దనస్వామి దేవాలయంలో శ్రీజనార్దనస్వామి కల్యాణ మహోత్సవం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. నిత్యహోమం, బలిహరణ, విశేష పూజలు చేశారు. శనివారం రాత్రి శ్రీజనార్దనస్వామిని శేషవాహనంపై ఊరేగిస్తూ కర్లపాలెం పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు.

కూటమితోనే సమస్యలు లేని గ్రామాలు సాధ్యం

● ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 20 : కూటమి ప్రభుత్వంతోనే సమస్యలు లేని గ్రామాలు సాధ్యమని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. మండలంలోని జమ్ములపాలెం, చెరువు, జిల్లెళ్ళమూడి, మూలపాలెం గ్రామాలలో శనివారం నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామగ్రామాన మహిళలు హారతులు పట్టి పసుపుజెండాలతో జేజేలు పలికారు. అడుగడుగున జనస్పందన చూసి నరేంద్రవర్మ ఆగి వారికి సూపర్‌సిక్స్ కరపత్రాలు అందజేసి అధికారంలోకి వస్తే కూటమి చేపట్టే కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి నరేంద్రవర్మ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీటి సమస్య లేకుండా చూస్తానన్నారు. డ్రైనేజి వ్యవస్థను ప్రక్షాళన చేసి సాగునీటి కాల్వలు



నరేంద్రవర్మకు హారతులు పడుతున్న మహిళలు



ప్రజలకు అభివాదం చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ

పూర్తి స్థాయిలో ఆధునీకరిస్తామన్నారు. వీధిదీపాలు, దోమల నివారణ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. వైసీపీ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి తెలుసుకున్న నరేంద్రవర్మ తీవ్రంగా స్పందించి వచ్చేది ప్రజాప్రభుత్వమని ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తారని తెలిపారు. సమస్యలు లేని గ్రామాలు, పట్టణాభివృద్ధి సాధించటమే సంకీర్ణకూటమి ప్రధాన ఉద్దేశ్యమన్నారు. లోకల్ మేనీఫెస్టోతోపాటు టీడీపీ మేనీఫెస్టో అమలు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతామన్నారు. అవ్వాతాతలకు నెలకు రూ.4 వేలు చొప్పున పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. కావున తనను, తనతోపాటు ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

దుష్ట పరిపాలన అంతానికి సైనికుల్లా పని చేయాలి

● మైనార్టీల అభ్యున్నతి కోసం కృషి చేస్తా

● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, ఏప్రిల్ 20: రాష్ట్రంలో జగన్ దుష్ట పరిపాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. నిజాంపట్నం మండలం బావూజీపాలెంలో కూటమి అభ్యర్థి అయిన అనగాని సత్యప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వందలాది మంది ముస్లిం మైనార్టీ మహిళలు, గ్రామస్థులు ఎమ్మెల్యే అనగానికి ఘన స్వాగ తం పలికారు. అడుగడుగున నిరాజనాలు పట్టారు. పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళ పాల



బావూజీపాలెంలో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



ప్రచారరథంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

నలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నేట్టేశారన్నారు. ప్రజలను రక్షించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కంకణబద్ధులై ఎన్డీఏ కూటమిని ఏర్పాటు చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం అన్ని విధాలా ఆదుకున్నామన్నారు. మసీదుల అభ్యున్నతి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న మసీదులను అభివృద్ధి చేసిన ఘనత టీడీపీ దేనన్నారు. పట్టణంలో జరిగిన ప్రచారంలో ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, జనసేన పార్టీ సమన్వయ కర్త మత్తి భాస్కరరావు, షేక్ జిలాని, అబ్దుల్ జాఫర్, షేక్ రబ్బాని, షేక్ ముస్తాఫా, అబ్దుల్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

● అభివృద్ధికి ఆమడదూరంలో గ్రామాలు

● ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి ఆనందబాబు

భట్టిప్రోలు, ఏప్రిల్ 20 : ఆదరించి అండగా నిలవండి అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఆళ్ళమూడి, పల్లెకోన, రాచూరు గ్రామాల్లో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలిపిస్తే 4రెట్లు అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు. గతంలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే నాగార్జున చేసిన అభివృద్ధి ఏమి లేదని ఓట్లు అడిగేందుకు ప్రజల్లోకి వచ్చే దమ్ములేక మరో నియోజకవర్గానికి పారిపోయాడని ఆరోపించారు. ఎక్కడ నుంచో మరొక వ్యక్తిని ఇక్కడకు తీసుకువచ్చారని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునా



ఆళ్లమూడిలో దివ్యాంగుడికి భరోసా కల్పిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు



చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆనందబాబు, తనయుడు అఖిలేష్

యుడు ఎస్సీ, ఎస్టీలతో సమానంగా బీసీలకు రక్షణ చట్టం తీసుకువచ్చారని 50 సంవత్సరాలకే బీసీలకు పింఛన్ అందిస్తామని బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. జగన్ కోడికత్తి డ్రామాను, గులకరాయి నాటకాన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని కూటమి అధికారంలోకి రాబోతుతుందని ఆనందబాబు స్పష్టం చేశారు. మేము సైతం అంటూ ఆనందబాబు ప్రచారంలో అధికసంఖ్యలో మహిళలు, వృద్ధులు, చిన్నారులు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, టీడీపీ మండల కన్వీనర్ వాకా శేషుబాబు, నక్కా అఖిలేష్, నాయకు లు రాజులపాటి వెంకటేశ్వరరావు, వేజళ్ళ సతీష్, రాయన ప్రసాద్, గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ కైతేపల్లి షాలేం రాజు, నాయకులు దున్నా తిరుపతి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

● ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

రేపల్లె, ఏప్రిల్ 20: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రపంచ పటంలో నెంబర్‌వన్ స్థానంలో నిలిపే సత్తా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకే ఉందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు మిఠాయిలను పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, కొపనాతి రాజశేఖర్, దాసరి నాగరాజు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, దండుప్రోలు వెంటేశ్వరరావు, తాడిపర్తి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేస్తున్న నరేంద్రవర్మ తదితరులు



కేక్ కట్ చేస్తున్న వేములపల్లి సుబ్బారావు, అనగాని సత్యప్రసాద్ తదితరులు

రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం : వేగేశన

బాపట్ల, ఏప్రిల్ 20 : రాష్ట్రానికి విజన్ కలిగిన చంద్రబాబునాయుడు నాయకత్వం అవసరం ఎంతైనా ఉందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి నరేంద్రవర్మ ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి అక్కడ ఏర్పాటు చేసిన చంద్రబాబు జన్మదిన కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే చంద్రబాబునాయుడు రాజకీయాలలో చురుగ్గా పాల్గొని విజనరీ నాయకునిగా, రాష్ట్రముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసి పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు తోట నారాయణరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, బీజేపీ నాయకులు కరీముల్లా, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి, సీనియర్ నాయకులు ఎండీ మొహిద్దీన్‌బేగ్, దుర్గాప్రసాద్, వేమవరపు విజయ్‌కుమార్, మహిళా నాయకులు కూచిపూడి ఝాన్సీరాణి, దగ్గుమల్లి రాణి, దండమూడి సంధ్యారాణి, మందపాటి ఆంద్రేయ, షాకా, చినబాబు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 20 : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పిట్టలవానిపాలెం మండల టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పిట్టలవానిపాలెం టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్జల్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటిల ఆధ్వర్యంలో పార్టీనాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రబాబునాయుడు జన్మదిన కేక్ కట్‌చేసి పుట్టిన రోజులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌ఖాశీం, సీనియర్ నాయకుడు లక్కంరాజు వెంకటపతిరాజు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కనుమూరి సాంబమూర్తిరాజు, మండల ప్రధాన కార్యదర్శి పిట్టు సాయిబాబారెడ్డి, ఎం.శంకరరెడ్డి, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కె.కిషోర్‌రెడ్డి, మాజీ ఎంపీ బి.వెంకటసులోచన నారాయణ, మండల మైనార్టీ నాయకులు షేక్ మీరా, చందోలు గ్రామ యువనాయకులు సయ్యద్ నిజాం, ఆయా గ్రామపార్టీల అధ్యక్షులు మహ్మద్ రజాక్, కె.చక్రధర్‌రెడ్డి, జి.వెంకయ్య, దండు శ్రీనివాసరాజు, ఎం.చంటి, ఎన్.నాగరాజు, సలీంబేగ్, డేవిడ్, పి.విష్ణువర్థన్, అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

● కర్లపాలెం, ఏప్రిల్ 20 : స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ యువనాయకుడు వేగేశన రాకేష్‌వర్మ చంద్రబాబు జన్మదిన కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కేక్ పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, గుంపుల కన్నయ్య, కుం చాల నాగిరెడ్డి, దొప్పలపూడి రాజశేఖర్, మద్దిబోయన బుల్లియ్య, షేక్.బాజి, కట్టా సుజాత, పిట్టు చంద్రశేఖర్‌రెడ్డి, అంగిరేకుల ఏడుకొండలు, సయ్యద్ రఫీ, పఠాన్ అహ్మద్‌బాషా, బాషా, జిలానీ, నక్కల వెంకటరాజు, పి.శ్రీనివాసరావు, నక్కల శేషయ్య, మిక్కిలి ప్రవీణ్ పాల్గొన్నారు.

● చుండూరు ఏప్రిల్ 20 : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను యడ్లపల్లిలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేత తమ్మా శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు పరిపాలన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూదేటి ఎల్లారెడ్డి, కంఠంనేని రాహుల్, ఆలపాటి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలి

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

భట్టిప్రోలు, ఏప్రిల్ 20: గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో శనివారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న వేమూరులో తాను నామినేషన్ వేస్తున్నందున భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. నామినేషన్ ర్యాలీ నుండే వైసీపీ పతనం ప్రారంభం కావాలని అధిశగా భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. దుర్మార్గుడు జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు సన్నద్ధం కావాలని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అవగాహనతో పని చేయాలన్నారు. వేమూరులో జరిగే నామినేషన్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కష్టించి పని చేసిన వారందరిని గుర్తు పెట్టుకుంటానని విభేదాలను పక్కన పెట్టి కష్టపడాలని ఆనందబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల కన్వీనర్ వాకా శేషుబాబు, నాయకులు వేములపల్లి జగన్నాధరావు, బట్టు మల్లికార్జునరావు, మోటూరు పుణ్యశ్రీనివాసరావు, కనపర్తి సుందరరావు, జయశీలరావు, పోతార్లంక రాజేష్, వెంకటేశ్వరరావు, వామనపల్లి కోటేశ్వరరావు, డోలా శివకుమార్, కర్ణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలతో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 40 కుటుంబాలు

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. మండలంలోని ఆళ్ళమూడి గ్రామం నుంచి 15 కుటుంబాలు టీడీపీలో చేరాయి. పల్లెకోన గ్రామం నుంచి 25 కుటుంబాలు శనివారం రాత్రి జరిగిన ప్రచార కార్యక్రమంలో టీడీపీలో చేరగా వారికి టీడీపీ కండువాలు కప్పి నక్కా ఆనందబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, టీడీపీ నాయకులు కైతేపల్లి సాలేం రాజు, దున్నా తిరుపతి, రాయన ప్రసాద్, వేజళ్ళ సతీష్, రాజులపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

22న నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కొల్లూరు, ఏప్రిల్ 20: వేమూరు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థిగా సోమవారం నామినేషన్ వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు టీడీపీ, జనసేన శ్రేణులకు సూచించారు. శనివారం స్థానిక ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్‌లో టీడీపీ, జనసేన పార్టీల సర్వసభ్య సమావేశంలో కూటమి అభ్యర్థి ఆనందబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక నుంచి భారీ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నట్లు తెలిపారు. తిప్పలకట్ట గ్రామానికి చెందిన కొంతమంది వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ మాజీ మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తొలుత చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త ఊసా రాజేష్, మండల టీడీపీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, జనసేన నాయకులు బొందలపాటి చలమయ్య, వెలివెల రత్తయ్య, సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు సుంకర రాంబాబు, ఆయా గ్రామాల మిత్ర పక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● అమృతలూరు, ఏప్రిల్ 20 : వేమూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా నక్కా ఆనందబాబు ఈ నెల 22వ తేదీన నామినేషన్ వేస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. శనివారం అమృతలూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మండల స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ పార్టీ నాయకు లు, కార్యకర్తలు వేలాది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని కోరారు.

ఎన్డీయే కూటమికే ఎమ్మార్పీఎస్ మద్దతు

చుండూరు ఏప్రిల్ 20 : ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ నిర్ణయం మేరకు రానున్న ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఎన్డీయే కూటమి తెలుపుతున్నట్లు మండల అధ్యక్షుడు గోపి మాదిగ శనివారం తెలిపారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబును కలసి మండలంలోని ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంస్థలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో తమ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు గోపి మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్, సీహెచ్ రాజశేఖర్, ఇసాక్, రత్నకుమారి, రమేష్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో యానాదులకు పక్కా గృహాలు నిర్మించాం

● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



సమావేశంలో మాట్లాతున్న అనగాని సత్యప్రసాద్

రేపల్లె, ఏప్రిల్ 20: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ఎన్డీ యే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యానాదుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నగరం గ్రామం, మండలంలో రేపల్లె మండలం తుమ్మల శాంతినగర్‌లో బొందలగరువు సమీపంలో వందలాది పక్కా గృహాలు నిర్మించి వారికి అండగా నిలిచామన్నారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఒక్క యానాది కుటుంబానికి కూడా న్యాయం చేసిన దాఖలాలు లేవన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీసమస్యలన్నీ పరిష్కరించటంతో పాటు మీపిల్లలు చదువుల బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని అండగా నిలుస్తుందని హామీనిచ్చారు. అవసరమైన వారికి నివేశన స్థలాలు ఇప్పించి పక్కా గృహాలు నిర్మిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు రేపల్లె రామాంజనేయులు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, జీవీ నాగేశ్వరరావు, మద్దుల అంకాలు, చిరంజీవు లు, యానాది మహనాడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కొమరగిరి నాగేశ్వరరావు, కొట్టూరి రాజశేఖర్, ఉప్పు సుబ్రహ్మణ్యం, నక్కా వెంకటేశ్వరరావు, తదితరు లు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన వైసీపీ నాయకులు

రేపల్లె, ఏప్రిల్ 20: జనసేనలో చేరిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామని జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పూడికి చెందిన వైసీపీ ఎంపీటీసీ అల్లంశెట్టి సతీష్‌బాబు, అరవపల్లి వైసీపీ ఉపసర్పంచ్ భూపతి బాలకృష్ణ, నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు వైసీపీ కోసం పనిచేస్తే అల్లంశెట్టి సతీష్‌బాబు కుటుంబసభ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు వైసీపీ నాయకులు నమోదు చేయడాన్ని ఆయన ఖండించారు. రేపల్లె నియోజకవర్గంలో కూటమి బలపర్చిన అనగాని సత్యప్రసాద్ గెలుపు కోసం జనసైనికులు కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ రేపల్లె రూరల్ మండలం అధ్యక్షుడు రేపల్లె జానకిరామయ్య, పట్టణాధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో తొలి నామినేషన్ దాఖలు

రేపల్లె, ఏప్రిల్ 20: రేపల్లె నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ తరపు నుంచి ఒక నామినేషన్ అందించారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేలా షారోన్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రేపల్లె నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా డొక్కా శ్రీనివాసబాబు నామినేషను వేశారు. ఆమె మా ట్లాడుతూ ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పిరమిడ్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

వేమూరు, ఏప్రిల్ 20 : వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పిరమిడ్ పార్టీ తరఫున కట్టెపోగు విజయ్‌కుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. వేమూరు తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడుకు నామినేషన్ అందించారు.


రింగ్‌రోడ్‌లో మంత్రి రజని ఆఫీస్ ఎదుట బైకులతో రోడ్డు బ్లాక్ చేసిన వైసీపీ కార్యకర్తలు

ఆరు సార్లు.. అప్రతిహతంగా..

- డబుల్ హ్యాట్రిక్ మహానేత కొత్త రఘురామయ్య
- కేంద్రంలో కీలక మంత్రి పదవులు
- వరుసగా ఆరు సార్లు ఎంపీగా విజయం


జవహర్‌లాల్ నెహ్రూతో కొత్త రఘురామయ్య


కొత్త రఘురామయ్య

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఓటమి ఎరుగని మహానాయకుడు.. దాదాపు మూడు దశాబ్దాలపాటు పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా ఆరుసార్లు విజయకేతనం ఎగురవేసి డబుల్ హ్యాట్రిక్ సాధించారు. ఓటమి ఎరుగని ధీరుడు కొత్త రఘురామయ్య కేంద్ర ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులను అలంకరించారు. 1952 నుంచి 1979 వరకు లోక్ సభ సభ్యుడిగా ఉన్నారు. సంగం జాగర్లమూడి గ్రామంలో 1912, ఆగస్టు 6న ఆయన జన్మించారు. గుంటూరులోని ఆంధ్రా క్రిష్టియన్ కళాశాల, లక్నో విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారు. అనంతరం రఘురామయ్య ఇంగ్లాండులోని మిడిల్ టెంపుల్ వెళ్ళి 'బార్-ఎట్-లా' చదివాడు. స్వదేశము తిరిగి వచ్చి 1937 నుంచి 1941 వరకు మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తదుపరి బ్రిటీష ప్రభుత్వంలో న్యాయశాఖలో కొంతకాలం ఉద్యోగం చేశారు. అనంతరం భారత ప్రభుత్వ న్యాయ శాఖలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేశారు. 1951లో ప్రభుత్వ ఉద్యోగం వదలి జాతీయ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయరంగంలోకి అడుగు పెట్టారు.

మూడు దశాబ్దాలుపాటు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకపాత్ర వహించారు. తొలి లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తెనాలి నుంయి (1952-57) ఎన్నికయ్యారు. రెండవ లోక్ సభ (1957-62) ఎన్నికల్లో గుంటూరు లోక్ సభా స్థానం నుంచి గెలుపొందారు. ఆ తదుపరి వరుసగా 3వ లోక్ సభ (1962-67), 4వ లోక్ సభ (1967-72), 5వలోక్ సభ (1972-77), 6వ లోక్‌సభ (1977-1980) లలో గుంటూరు నియోజకవర్గం నుంచి విజయం సాధించారు.

జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో 1957లో రక్షణ శాఖ సహాయ మంత్రిగా.. 1964 వరకు రక్షణ, కార్మిక, పౌర సరఫరాలు మంత్రిగా పనిచేశారు. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రివర్గంలో(1964-66) వరకు పౌర సరఫరాలు, సాంకేతిక శాఖలకు కేంద్రమంత్రిగా సేవలందించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇందిరాగాంధీ గారి మంత్రివర్గంలో(1966- 77) వరకు న్యాయ, పెట్రోలియం, పార్లమెంటరీ వ్యవహారాలు, నౌకా రవాణా, పర్యాటక శాఖామాత్యులుగా సుదీర్ఘకాలం పనిచేశారు. దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర పజలకు విశేష సేవలు అందజేశారు.

1975లో ఆంధ్ర విశ్వవిద్యాలయం, 1977లో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం కొత్త రఘురామయ్యకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించాయి. కళాప్రపూర్ణ పురస్కారాన్ని కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించి ఆయనను సత్కరించింది. పార్లమెంట్ సభ్యుని పదవిలో ఉన్న సమయంలోనే 1979 జూన్ 6న రఘురామయ్య మరణించారు. కొత్త రఘురామయ్య పేరుతో నరసరావుపేట, దుగ్గిరాలలో రెండు కళాశాలలు ఏర్పాటు చేశారు.

డబ్బులిచ్చి.. తరలించారు

- మంత్రి రజని నామినేషన్ ప్రక్రియలో భారీగా జనసమీకరణ
- డ్వాక్రా మహిళలకు నగదు, చీరలు
- రింగ్ రోడ్ వద్ద వైసీపీ కార్యకర్తలు బైక్‌లతో హల్‌చల్

గుంటూరు (కార్పొరేషన్), ఏప్రిల్ 20: రాష్ట్ర మంత్రి విడదల రజిని నామినేషన్ రోజున బలప్రదర్శన కోసం అడుగడుగునా ఎన్నికల నియమావళిని ఉల్లఘించా రు. వైసీపీ నాయకులు యథేచ్ఛగా డబ్బు, మద్యం పంపిణీ చేశారు. శనివారం ఆమె గుంటూరు పశ్చిమ వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రింగ్ రోడ్‌లోని ఐడీబీఐ బ్యాంక్ సెంటర్ నుంచి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా జరిగింది.

పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ నుంచి ఆయా డివిజన్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పెద్దఎత్తున జన సమీకరణకు భారీగా డబ్బులు ఖర్చు పెట్టారు. అనేక ప్రాంతాల్లో టిఫిన్, భోజన సదుపాయాలు కల్పించారు.

నియోజకవర్గంలోని సీఎంఎంకు రూ.20 వేలు, చీర, కమ్యూనిటీ ఆర్గనైజర్స్(సీవో) ఏడుగురికి రూ.పదివేల రూపాయలు నగదు, చీర, రిసోర్స్ పర్సన్స్ (ఆర్‌పీ) సుమారు 100 మందికి 5 వేల రూపాయల చీర అందించినట్లు సమాచారం. దీంతో డ్వాక్రా మహిళలను పెద్దఎత్తున నామినేషన్ ప్రక్రియకు తరలించారు. ప్రతి ఒక్కరికి నగదు, ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనాన్ని పెట్టి మరి ఆటోలో తీసుకొచ్చి తిరిగి అదే ఆటోలో ఇంటి వద్ద వదిలిపెట్టే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో సీఎంఎం, సీవోలు, ఆర్పీలు డబ్బులు తీసుకొని పెద్దఎత్తున డ్వాక్రా మహిళలను తరలించారు.

మంత్రి రజని నామినేషన్ ప్రక్రియలో డబ్బులు, మద్యం ఏరులై పారాయి. మగాళ్లకు ప్రతి ఒక్కరికి క్వార్టర్ బాటిల్ పంపిణీ చేశారు. మందుతోపాటు రూ.500 అందజేశారు. మహిళలకు రూ.500, చీరను పంపిణీ చేశారు. ఈ ప్రక్రియ అంతా కళ్లెదుట జరుగుతున్నా ఎన్నికల పరిశీలకులు, మైక్రో అబ్జర్వర్లకు, ఇతర ఎన్నికల అధికారులకు ఎక్కడా కనపడలేదు.

రింగ్ రోడ్‌లో అరాచకం...

రింగ్ రోడ్‌లో మంత్రి రజిని ఆఫీస్ వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు అరాచకం సృష్టించారు. ఐడీబీఐ బ్యాంక్ ఎదుట రోడ్డును బైకులతో బ్లాక్ చేసి వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కలిగించారు. దీంతో ఆ దారిలో వెళ్లేవారు ట్రాఫిక్‌లో ఇరుక్కొని ఇబ్బందులు పడ్డారు. మంత్రి రజిని కార్యాలయం ఎదుట సుమారు గంటకు పైగా బైకులను అడ్డుగా పెట్టి ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

చివరి నిమిషంలో ఛాన్స్ మిస్


మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి

గుంటూరు సిటీ, ఏప్రిల్ 20: ఎన్నికల వేళ రాజకీయ పార్టీల కూడికలు,తీసివేతలకు తెంపేవుండదు. ఈ లెక్కల్లో రాత్రికి రాత్రి ఎంపీ, ఎమ్మెల్యే లు అయిన వాళ్లు ఉన్నారు.. రాత్రి కి రాత్రి కి ఛాన్స్ మిస్ అయిన వాళ్లు వున్నారు.1999 ఎన్నికల్లో గురజాల నియోజకవర్గంలో అటువంటి ఆసక్తి కర సన్నివేశం జరిగింది. అంతా ఓకే అయ్యింది బీ-ఫామ్ తీసుకోవటానికి రమ్మని మాజీ ఎమ్మెల్సీ టిజివి కృష్ణరెడ్డి కి హైదరాబాద్ గాంధీ భవన్ నుండి ఫోన్ వచ్చింది. పట్టలేని సంతోషం తో ఆయన గురజాల నుండి హైదరాబాద్ వెళ్లే సరికి సీన్ మారిపోయింది. నరసరావుపేట పార్లమెంటు పరిధిలో బీసీలకు ఒక్క సీటు ఐయినా ఇస్తే బాగుంటుందన్న వాదన తెర పైకి రావటంతో టిజివికి ఛాన్స్ మిస్ అయ్యింది. ఆ సీట్‌ను ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి కేటాయించడంతో ఎగువ సభలో ప్రవేశించేందుకు టిజివి కృష్ణా రెడ్డి దశాబ్ద కాలం వేచి చూడాల్సి వచ్చింది.

వృద్ధులు.. దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు





(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

వృద్ధులు.. దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులు హోం ఓటింగ్ వినియోగించుకోవచ్చు. ఇందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు హక్కును పొందేందుకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఫారం-12డి దరఖాస్తు చేసుకుంటే ఎన్నికల కమిషన్ నిర్దేశించిన తేదీల్లో వారి ఇంటి వద్దకే వెళ్లి ఓటు వేయించుకోనున్నారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు జారీ చేయడంతో తదనుగుణంగా చర్యలు చేపట్టారు. ఉద్యోగులు ఏ విధంగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకుంటారో అదే విధంగా వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తులను అందుబాటులో ఉంచారు. ఆ దరఖాస్తు తోపాటు ఓటరు కార్డు నకలు కూడా జత చేసి సమర్పించాలి. నియోజకవర్గ పరిధిలోని ఆర్వోల వద్ద దరఖాస్తు చేసుకుంటే వచ్చేనెల 5వ తేదీ నుంచి 9వ తేదీలోపు వారి ఇంటి వద్దకే వచ్చి ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ఆర్వో కార్యాలయాల్లో దరఖాస్తులు కూడా స్వీకరిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జరిగే ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం ఈ అవకాశాన్ని కల్పించింది.

ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

- ఎస్పీ వకుల్ జిందాల్


నిజాంపట్నంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

రేపల్లె, ఏప్రిల్ 20: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. శనివారం రేపల్లె నియోజకవర్గంలోని చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా ముందస్తు చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అన్ని చోట్ల అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్నారు. క్యూలైన్ల ఏర్పాట్లు, తగిన లైటింగ్, బారికేడ్లు తదితర విషయాలపై స్థానిక అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, రూరల్ సీఐ మల్లికార్జునరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఉందా.. లేదా?

- డీఆర్వోకు ఏపీజేఏసీ నాయకుల వినతి

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఉందా.. లేదా అని ఏపీజేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు ప్రశ్నించారు. పోస్టల్ బ్యాలెట్ గడువు సమీపిస్తున్నా ఇంతవరకు జిల్లాలో ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. పోస్టల్ బ్యాలెట్‌పై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతూ శనివారం కలెక్టరేట్‌లో డీఆర్వో పెద్ది రోజాకు ఏపీజేఏసీ ఉద్యోగుల సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఘంటశాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ వినియోగం నూరు శాతం జరిగేలా ఎన్నికల సంఘం దిశా నిర్దేశం చేసినా జిల్లాలో ఆ పరిస్థితి కనబడటం లేదని తెలిపారు. 12 డీ ఫామ్‌లను ఎక్కడ సమర్పించాలనే విషయమై ఉద్యోగుల్లో అయోమయం నెలకొందన్నారు. ఫామ్‌లను తహసీల్దార్లకు ఇవ్వాలని, కొందరు, ఓటు ఉన్న చోటే తహసీల్దార్లకు ఇవ్వాలని మరి కొందరు, నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ తహసీల్దారుకు ఇవ్వాలని ఆర్‌వోలు చెబుతూ ఉద్యోగుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సిబ్బంది నిర్వాకంతో ఉద్యోగుల ఓట్లు ప్రమాదంలో పడ్డాయన్నారు. పోలింగ్ రోజున ఫామ్ 12తో నేరుగా బూత్‌కు వెళ్లి ఓటు వినియోగించే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఏసీ కన్వీనర్ శెట్టిపల్లి సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగుర్ షరీఫ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు బసవ లింగారావు, వేళనని రాజు, కళాధర్, పెదబాబు, అంజనేయులు, జానీబాషా, శ్యామ్‌సుందర్, శ్రీనివాస్, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

26 వరకు పోస్టల్ బ్యాలెట్ పొడిగింపు

పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12 డీలపై ఓపీవోలు, ఇతర సిబ్బందిలో గందరగోళం నెలకొన్నది. ఒకపక్క గడువు సమీపిస్తుండటం, మరోవైపు అస్పష్టత తొలగకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఎట్టకేలకు ఎన్నికల సంఘం నుంచి పోస్టల్ బ్యాలెట్‌పై విధి విధానాలను జారీ చేసింది. ఫారం-12డీల స్వీకారానికి గడువు తేదీని ఈ నెల 22 నుంచి 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించింది. ఉద్యోగి ఎక్కడైతే పని చేస్తున్నాడో తన ఓటు వేరే నియోజకవర్గం/జిల్లాలో ఉన్నా ఫారం-12డీని మాత్రం పని ప్రదేశంలోని నియోజకవర్గ కేంద్రంలో ఉండే ఏఆర్‌వోకే ఇవ్వాలిని తేల్చింది. ఏఆర్‌వోలు తమ వద్దకు వచ్చిన ఫారం-12 డీలను ఏ రోజుకు ఆ రోజు ఆర్‌వోలకు పంపాలి.


డీఆర్వో పెద్ది రోజాకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీజేఏసీ నాయకులు

మహిళలంటే మహాశక్తి

- ఆవకాయ పట్టాలన్నా.. అంతరిక్షానికి వెళ్లాలన్నా మహిళలకే సాధ్యం!
- ప్రజలందరి ఆశీస్సులతో నిండు నూరేళ్ల చంద్రబాబు సేవలు
- తాడేపల్లి స్త్రీశక్తి, మహిళా మిత్ర డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 20: ఆవకాయ పట్టాలన్నా, అంతరిక్షానికి వెళ్లాలన్నా మహిళలకే సాధ్యమని, మహిళలంటే మహాశక్తి అని, నేడు ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి గౌడ కళ్యాణ మండపంలో స్త్రీశక్తి లబ్ధిదారులు, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో శనివారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. మహిళలకు ప్రత్యేకంగా యూనివర్సిటీ స్థాపించింది కూడా ఎన్టీఆరేనని అన్నారు. ఆయన ప్రజాసేవకు కొనసాగింపుగా చంద్రబాబు, లోకేశ్‌లు మహిళల సాధికారతకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు దేశం మొత్తం మీద ఏపీలో డ్వాక్రా సంఘాలను నెంబర్ 1గా నిలిపారని బ్రాహ్మణి అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళల స్వయం ఉపాధికి సహకారం అందిస్తూ చంద్రబాబు, లోకేశ్‌లు మహిళా సాధికారతను మాటల్లోనే కాకుండా చేతల్లో చూపిస్తున్నారన్నారు. అందుకు ఉదాహరణగా వివాహమయ్యాక వారి ప్రోత్సాహకంతోనే తాను యుఎస్, సింగపూర్ వెళ్లి ఉన్నత చదువులు చదివానని బ్రాహ్మణి తెలిపారు. హెరిటేజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యాపారాన్ని చూసుకోవడమేకాక, బసవతారకం క్యాన్సర్ సెంటర్ ద్వారా సేవలందిస్తున్నాని చెప్పారు. హెరిటేజ్ ద్వారా మహిళా రైతులను ప్రోత్సహించడంతోపాటు వారి ఆదాయం పెరిగి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామన్నారు.

మంగళగిరి ప్రజలే కుటుంబంలా...

గత ఎన్నికల్లో మంగళగిరిలో లోకేశ్ ఓడిపోయినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నారని బ్రాహ్మణి తెలిపారు. మంగళగిరి ప్రజలను లోకేశ్ ఆయన కుటుంబంలా భావిస్తూ సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. మంగళగిరిని దేశంలో నెంబర్ 1గా చేయాలన్న లక్ష్యంతో ఆయన పని చేస్తున్నారని తెలిపారు. అన్న క్యాంటీన్లు, పెళ్లికానుక, సంజీవిని ఆరోగ్య పథకాల వంటి కార్యక్రమాల ద్వారా సేవ చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉండే ఇంత చేస్తున్నారంటే ఎమ్మెల్యేగా ఎన్నికైతే లోకేశ్ ఎంత సేవ చేస్తారో మహిళలంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలకు అన్ని రంగాల్లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చేది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.

స్త్రీశక్తి సేవలు అభినందనీయం: పెమ్మసాని శ్రీరత్న

గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి డాక్టర్ శ్రీరత్న మాట్లాడుతూ మంగళగిరిలో మహిళల స్వావలంబనక స్త్రీ శక్తి పథకం ద్వారా లోకేశ్, బ్రాహ్మణి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తాను గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు కుటుంబంలో ఇంటిపెద్ద సంపాదనపై అయిదారుగురు ఆధారపడి జీవించడం చూశారన్నారు. అటువంటి కుటుంబాల్లో మహిళలకు స్త్రీశక్తి వంటి పథకం ఎంతో ఆలంబనగా నిలుస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైతే ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రమంతా అమలు చేయడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న చంద్రశేఖర్, లోకేశ్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అప్పుడే భారీ ఎత్తున అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు.


చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బ్రహ్మణి, మహిళా నేతలు

స్త్రీశక్తి ద్వారా కుటుంబాలకు చేదోడుగా నిలుస్తున్నాం

ఈ సమావేశంలో పలువురు స్త్రీశక్తి లబ్దిదారులు నారా బ్రాహ్మణి ఎదుట తమ మనోభావాలను తెలియజేశారు. అనూష అనే మహిళ మాట్లాడుతూ పెరిగిన ధరలు, చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను భారంగా లాగుతున్న సమయంలో స్త్రీశక్తి పథకం మాకు ఎంతగానో ఉపకరించిందన్నారు. ఈ పథకం ద్వారా కుట్టు శిక్షణ పొంది ఆదాయం పొందుతున్నారన్నారు. జుహేదా మాట్లాడుతూ నేను డిగ్రీ చదివి ట్యూషన్స్ నడుపుతున్నానని, ఆ ఆదాయం సరిపోక స్త్రీశక్తి పథకం ద్వారా మిషన్ నేర్చుకుని, స్టిచ్చింగ్ నేర్చుకోవడం వల్ల నాకు అదనపు ఆదాయం సమకూరుతోందని ఆనందం వ్యక్తం చేసింది. మరికొందలు లబ్దిదారులు మాట్లాడుతూ చదువులేని మహిళలు కూడా నైపుణ్యంతో స్వయం ఉపాధి పొందేందుకు స్త్రీశక్తి పథకం ప్లాట్‌ఫాంలా ఉపయోగపడుతుందన్నారు. కేవలం ఉపాధి ఇవ్వడమే కాక తమ కుటుంబాల్లో ఆరోగ్య సమస్యలు ఎదురైన వారికి సంజీవని ఆరోగ్య రథాల ద్వారా సేవలందిస్తున్నారన్నారు. తమకు అండగా నిలుస్తున్న లోకేశ్‌ను పోరాడి గెలిపించుకుంటామన్నారు. నారా బ్రహ్మణి స్పందిస్తూ స్త్రీశక్తి మహిళలు సాధించిన విజయాలు తమకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

తొమ్మిది నామినేషన్లు

బాపట్ల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నామినేషన్ల ఘట్టంలో మూడో రోజు 9 దాఖలయ్యాయి. శనివారం దాఖలైన నామినేషన్లన్నీ అసెంబ్లీ నియోజకవర్గాలకు రాగా బాపట్ల లోక్‌సభకు ఒక్కటీ కూడా రాలేదు. వేమూరులో పిరమిడ్ పార్టీ తరపున ఒకటి, రేపల్లెలో బీఎస్‌పీ 1, బాపట్లలో టీడీపీ తరపున వేగేశన హరికుమారి రెండెసెట్లు నామినేషన్లు దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్లు వేశారు. అద్దంకిలో కాంగ్రెస్, పిరమిడ్‌పార్టీ, బీఎస్‌పీ తరపున ఒక్కో నామినేషన్ దాఖలయ్యాయి.

అంబటి మురళిపై మరో కేసు నమోదు

పొన్నూరుటౌన్, ఏప్రిల్ 20:: పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణపై తాజాగా మరో కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వైసీపీపై నాలుగు కేసులు నమోదైన్నట్లు సమాచారం. శనివారం అంబటి మురళీకృష్ణపై మరో కేసు నమోదు చేశారు. ఈ నెల 13వ తేదీన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై రాయి దాడి జరిగిన తర్వాత అనుమతులు లేకుండా పట్టణంలోని ఐల్యాండ్ సెంటర్‌లో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించటమే కాకుండా ప్రతిపక్ష టీడీపీపై అసత్య ఆరోపణలు చేయటంపై ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మురళీకృష్ణపై కేసు నమోదు చేశారు. మురళీపై వరుస కేసులు నమోదవటం పట్ల సర్వత్ర చర్చనీయాంసంగా మారింది.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉద్యోగి సస్పెన్షన్

పొన్నూరుటౌన్, ఏప్రిల్20: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాచవరం గ్రామంలోని దేవాదాయ శాఖ నైట్ వాచ్‌మెన్ ఉమ్మడి వినోద్ కుమార్‌ను సస్పెండ్ చేసిన్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ఎ.లక్ష్మీ కుమారి శనివారం తెలిపారు. ఈ నెల 13వ తేదిన వైసీపీ నిర్వహించిన సిద్ధం సభలో పాల్గొనటం, మానమ్మకం నువ్వే జగన్ బోర్డు ఏర్పాటు చేయటంతో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు ఉద్యోగం నుంచి తొలిగించిన్నట్లు ఆర్వో తెలిపారు.

ఏలూరి నామినేషన్‌కు తరలిరండి

- టీడీపీ శ్రేణుల విజ్ఞప్తి
- కూటమి అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం



సంతరావూరులో ప్రచారం చేస్తున్న మహిళలు .. ఇంకొల్లులో ప్రచారం నిర్వహిస్తున్న శ్రేణులు

మార్టూరు, ఏప్రిల్ 20 : పర్చూరులో సోమవారం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావాలని టీడీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం మార్టూరులో టీడీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. 22, 23వ బూత్‌ల పరిధిలో పాల కోఆపరేటివ్ బ్యాంక్ వీధిలో, పీర్ల చావిడి, పాత పోస్టాఫీస్, బొడ్డురాయి సెంటర్, గన్నవరం రోడ్, కరణం బజారులో ప్రచారం నిర్వహించారు. మార్టూరు గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, జనసేన పార్టీ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. వారంతా ఇంటింటికీ తిరుగుతూ పర్చూరు నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా ఏలూరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయనకు సంఘీభావంగా సోమవారం జరిగే నామినేషన్‌కు తరలిరావాలన్నారు. వచ్చేది టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వమని తెలిపారు. ఐదేళ్లుగా అరాచకాలు సాగించిన జగన్‌రెడ్డి ఎన్నికల సమయంలో కూడా దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఒక్కచాన్స్‌తో వచ్చిన జగన్‌రెడ్డిని ఓట్లతో బుద్ధి చెప్పి గద్దె దింపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం బాగు కోసం చంద్రబాబును, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏలూరిని గెలిపించుకోవాలన్నారు. అనంతరం సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంచుతూ చంద్రబాబు వస్తే అమలు చేసే పథకాలు, వాటి ప్రయోజనాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తాటి నాగేశ్వరావు, కామినేని జనార్దన్, షేక్ రజాక్, శివనాగేశ్వరావు, కన్నెగంటి శ్రీనివాసరావు, షేక్ ఫరూక్, అంజనేయులు, పోలూరి సింగయ్య, సకల అంజనేయులు, జంపని శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బుడే, మహిళలు పాల్గొన్నారు.

గన్నవరం గ్రామంలో ప్రచారం

యద్దనపూడి, (మార్టూరు) : యద్దనపూడి మండలంలో గన్నవరం గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ కార్యకర్తలు ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రధాన వీధిలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏలూరిని గెలిపించాలని సైకిలు గుర్తుపై ఓటు వేయాలని కార్యకర్తలు ప్రచారం చేశారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని, గన్నవరం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట వచ్చునని మండల పార్టీ అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి ప్రచారంలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గొట్టిపాటి సతీష్ కుమార్, పాపారాయుడు, సోమేపల్లి స్వాములు, నర్రా వెంకటేశ్వర్లు, నర్రా అంజనేయులు పాల్గొన్నారు.

కూటమి నేతల ప్రచారం

చినగంజాం : మండల పరిధిలోని గ్రామాల్లో టీడీపీ కూటమి పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, ఎంపీ అభ్యర్థి టీ కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరముగా నిర్వహిస్తున్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాల గ్రామంలో, సంతరావూరు, పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పెదగంజాం, పల్లెపాలెం, పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పు పల్లెపాలెం, పటమటి పల్లెపాలెం తదితర గ్రామాల్లో శనివారం కూటమి నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పొద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మి,


మార్టూరులో ప్రచారం చేస్తున్న శ్రేణులు

ఆసోది సుబ్బారెడ్డి, సీ.హెచ్.రాఘవయ్య, గొల్లపోతు వెంకటేశ్వర్లు, జె.సంధ్యారాణి, దేవతోటి నాగరాజు, అతిన సురేష్, గోవిందు సుబ్బారావు, కేశనపల్లి శ్యాంబాబు, దేవరపల్లి రాజేష్, బార్గవి, రాములు, శ్రీను, శ్రీనివాసరావు, సాయిని మహేష్, పవన్, సుబ్బారావు, షేక్ జిలాని, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సంతరావూరు, కడవకుదురులో కేక్ కట్ చేసి బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంకొల్లులో ప్రచారం

ఇంకొల్లు : టీడీపీ కూటమి శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబును గెలిపించాలని, పర్చూరు టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏలూరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంకొల్లు ఇస్లాంపేట, నక్కలపాలెం, గంగవరం గ్రామాలలో ఆయా గ్రామ నాయకులు విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయుడు హనుమంతరావు, పాలేరు రామకృష్ణ, జరుగుల శ్రీను, బీజేపీ నాయకులు నల్లూరి కృష్ణయ్య, వెనిగండ్ల వెంకటేశ్వర్లు, వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు.

రేపే ఎమ్మెల్యే ఏలూరి నామినేషన్

భారీగా తరలిరావాలని శ్రేణులకు పిలుపు

పర్చూరు, ఏప్రిల్ 20 : తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రజా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావు ఈనెల 22న నామినేషన్ దాఖలు చేయనున్నారని శనివారం ఏలూరి క్యాంప్ కార్యాలయం సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఏలూరి క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా మార్టూరు, గన్నవరం, రోడ్డులోని వినాయక స్వామి ఆలయంలో ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం దండుదోవ మీదుగా ఎనమదుల అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అక్కడి నుంచి యద్దనపూడి మీదుగా జాగర్లమూడిలో మహంకాళీ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తారన్నారు. అనంతరం పెద్దివారిపాలెం అంజనేయస్వామి విగ్రహం, చర్చిలలో ప్రార్థనలు చేసి అక్కడి నుంచి కొల్లావారిపాలెం మీదుగా పర్చూరుకు చేరుకుంటారన్నారు. బొమ్మల సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. అనంతరం పర్చూరు తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీకి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, ఏలూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి.. కారంచేడులో కేక్ కట్ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

చినగంజాం, ఏప్రిల్ 20 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజును శనివారం ఘనంగా నిర్వహించారు. బాబు పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో సోపిరాల గ్రామంలో వేడుకలు నిర్వహించారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య కేకు కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు, నాయకులు అబ్దుల్ కలాం అజాద్, చెరుకూరి రాఘవయ్య, కొండ్రగుంట శ్రీహరి, టీ.జయరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, వి.పార్థసారిధి, గంటా చెన్నయ్య, వాటుపల్లి ఏడుకొండలు, షేక్ సలాం, బడుగు సామ్యేలు, షేక్ నబీషా, షేక్ జిలానీ, టి.చిన్నా, వీ.శ్రీనివాసరావు, జి.నరసింహారావు, గోపాలం, జీవీ నారాయణ, గంటా లక్ష్మీనారాయణ, మోహన్‌రావు, శిఖరం సూరిబాబు పాల్గొన్నారు.

జేవీపాలెంలో..

పంగులూరు : మండలంలోని జాగర్లమూడివారిపాలెం గ్రామంలో శనివారం మాజీ సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు, తెలగతోటి రాధాకృష్ణ, హరిబాబు పలువురు నేతలు పాల్గొన్నారు.

ఏలూరి క్యాంపు కార్యాలయంలో

మార్టూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు కేక్ కట్ చేసి బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయేది చంద్రబాబు పాలన అని, కూటమితో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని దేవున్ని ప్రార్థించారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. అదేవిధంగా రాత్రి మార్టూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వలపర్ల గ్రామంలో ప్రధాన సెంటర్‌లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కంభంపాటి హనుమంతరావు, గంవెంకటేశ్వర్లు, సుబ్బారావు, షేక్ బషీర్, సలాం, శంకర్, యలగా రామాంజనేయులు పాల్గొన్నారు.

కారంచేడులో..

కారంచేడు(పర్చూరు) : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. కారంచేడులోని పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పర్చూరులో..

చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా పర్చూరులో మిఠాయిలు పంచిపెట్టి అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో కాకాని వీరయ్య చౌదరి, హైటెక్ సుభానీ, పఠాన్ బాజీ, అల్లం శ్రీను పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

ఇంకొల్లు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు శనివారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, వీరగంధం ఆంజనేయులు, పాలేరు రామకృష్ణ, వలేరు మార్క్, శివాజీ, రావి అంకమ్మ,కందిమళ్ల బిందుమాధవి పాల్గొన్నారు.

అద్దంకి టౌన్‌లో..

అద్దంకిటౌన్ : మాజీ సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుయువత అధ్యక్షుడు వడ్లవల్లి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి కాకాని అశోక్, టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దివ్యాంగ బాలునికి కేక్ తినిపిస్తున్న గొట్టిపాటి

విజనున్న నేత చంద్రబాబు

టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి

పంగులూరు, ఏప్రిల్ 20 : రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే ప్రగతి సాధ్యమని, చంద్రబాబు ఎంతో విజన్ ఉన్న నేత అని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని రామకూరు గ్రామ ఎస్టీ కాలనీలో శనివారం నిర్వహించిన టీడీపీ అధినేత చంద్రబాబు పుట్టినరోజు వేడుకలో గొట్టిపాటి పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కొత్తపల్లి సుజాత కేక్ కట్ చేయగా, దివ్యాంగ బాలునికి గొట్టిపాటి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా గ్రామ నేతలతో ప్రజా సమస్యలపై చర్చించారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటు తథ్యమన్నారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించి, అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. అనంతరం గొట్టిపాటి గ్రామంలో జరిగిన పలు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడవల్లి అశోక్, మాజీ సర్పంచ్‌లు మానం సుబ్బారావు, తొట్టెంపూడి చంద్రశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మానం వెంకటరావు పాల్గొన్నారు.

బోసుమృతికి నివాళి : మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన కొప్పోలు బోసు (80) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గొట్టిపాటి శనివారం చందలూరులో బోసు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కమల్‌కిషోర్

టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలి

యువనేత కమల్‌కిషోర్ ఇంటింటి ప్రచారం

బల్లికురవ, ఏప్రిల్ 20 : రానున్న ఎన్నికలలో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని యువనేత గొట్టిపాటి కమల్ కిషోర్ (బాబీ) కోరారు. శనివారం మండలంలోని సోమవరప్పాడు గ్రామంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా కమల్‌కిషోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా దెబ్బతిన్నారన్నారు. రాష్ట్రంలో కంపెనీలు రాక, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు పెరిగిపోయారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, యువతకు ఉద్యోగాలు రావాలంటే బాబు ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బాబీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు అమరనేని కాశీయ్య, దేవినేని నరేంద్ర, అమరనేని భాస్కర్‌రావు, వినోద్ పాల్గొన్నారు.

నవరత్నాల పేరుతో జగన్ వంచన

టీడీపీ యువ నాయకుడు హర్షవర్ధన్


తంగేడుమల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్

సంతమాగులూరు, ఏప్రిల్ 20 : జగన్‌రెడ్డి నవరత్నాల పేరుతో జనాన్ని వంచించారని టీడీపీ యువ నాయకుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఆరోపించారు. మండలంలోని తంగేడుమల్లి గ్రామంలో శనివారం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కి మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్‌రెడ్డి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. 2.30లక్షల ఉద్యోగాలు, ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి మాటిచ్చి మడమ తిప్పారన్నారు. రాష్ట్రంలో ఉన్న కంపెనీలను భయపెట్టి బయటకు పంపించి, కొత్త వాటిని తీసుకురాకపోవడంతో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోయిందన్నారు. యువతను, రైతులను, ప్రజలను నిలువునా వంచించారన్నారు. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి మహిళలను మోసగించారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తారన్నారు. ఒకపక్క అభివృద్ధి.. మరోపక్క పేదల సంక్షేమానికి సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతోపాటు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు దాటిన మహిళలకు రూ.1500 అందజేస్తారని, బాలికలకు చదువుకు రూ.15వేలను అందజేస్తారని వివరించారు. రాష్ట్ర ప్రగతి, ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని హర్షవర్ధన్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గాడిపర్తి వెంకట్రావు, అట్లా చినవెంకటరెడ్డి, ఏసోబు, రమేష్, చేవూరి వాసిరెడ్డి, ఏడుకొండలు, చింతా రామారావు, శ్రీరామమూర్తి, మాదాల సుబ్బారావు, వసంత వేణుబాబు, కోటేశ్వరరావు, కొండలు, సుజాత, కొణికి గోవిందమ్మ, కృష్ణ, రామాంజి, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రోడ్డే వేయని వైసీపీ

- అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్మాణం
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి


ఉప్పలపాడులో ప్రచారం చేస్తున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

అద్దంకిటౌన్, ఏప్రిల్ 20 : ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏ గ్రామంలోనూ రోడ్లు వేసిన దాఖలాలు లేవని, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు ఎదురువెళ్లి రవికుమార్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లిన గొట్టిపాటి చంద్రబాబు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కనీసం రహదారులు బాగులేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లో రోడ్లు వేయిస్తామన్నారు. గతంలో మేము చేసిన అభివృద్ధే తప్ప ఎక్కడా పనులు జరగలేదన్నారు. ఇంకా గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అన్ని విధాలా నాశనమైన రాష్ట్రం గాడిలో పడాలంటే సమర్థుడైన చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అభివృద్ధి చేతగాని అసమర్థ జగన్‌రెడ్డి కరెంట్ చార్జీలను 9 సార్లు, అనేక రకాల పన్నులను పెంచడంలో దిట్ట అన్నారు. ఉప్పలపాడులో రూ.15 కోట్ల 56 లక్షలతో మంజూరు చేయించిన ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి ఐదేళ్లయినా పనులు చేపట్టలేదన్నారు. వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ పథకం పూర్తయితే ఆయకట్టు కింద మైలవరం, ఉప్పలపాడు గ్రామాల్లో 2,500 ఎకరాలకు సాగునీరు అంది సస్యశామలంగా ఉండేదన్నారు. వ్యవసాయ రంగానికి టీడీపీ ప్రథమ ప్రాధాన్యత ఇచ్చిందని, ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామన్నారు. అన్నీ సక్రమంగా సాగాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి కూటమి ఎంపీగా కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు అన్నబత్తిన సుబ్బయ్య, రాధాకృష్ణమూర్తి, నీలం ప్రసాద్, కటికాల సత్యనారాయణ, శ్రీనివాసరావు, భైరపునేని రామలింగయ్య, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆదరించండి.. బాధ్యతగా పనిచేస్తా

- టీడీపీ కూటమి అభ్యర్థి కొండయ్య
- వైసీపీని వీడిన పలు కుటుంబాలు


పార్టీలో చేరిన వాడరేవు, కీర్తివారిపాలెంవారితో కొండయ్య

చీరాల, ఏప్రిల్ 20 : సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఆదరించండి. బాధ్యతగా పనిచేస్తానని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యాలయంలో శనివారం మండల పరిధిలోని వాడరేవు, కీర్తివారిపాలెంకు చెందిన పలువురు కొండయ్య సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ జగన్ అరాచకాలకు అంతం పలికేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచకపాలనపై మండిపడ్డారు. సంక్షేమ పథకాల పేరుతో రూపాయి ఇచ్చి దొడ్డిదారిన రూ.10 దోచుకుంటున్నారన్నారన్నారు. ఇలాంటి నియంత పాలకులను ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు. అందుకు ఓటును వజ్రాయుధంగా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీలో చేరినవారికి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని కొండయ్య హామీ ఇచ్చారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండయ్య గెలుపునకు కృషి చేస్తాం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని టీడీపీ గల్ఫ్ కంట్రీస్ కోఆర్డినేటర్ వెంకట అప్పారావు అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం గల్ఫ్ కంట్రీస్ ప్రతినిధులు ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్యను కలిసి సంఘీభావం తెలిపారు. భవిష్యత్ కార్యాచరణలో తమ వంతు భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారు మహా స్వాప్నికుడు అనే పుస్తకాన్ని కొండయ్యకు బహూకరించారు.

మన ప్రతి అడుగు గెలుపు వైపే ఉండాలి

టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ప్రతి అడుగు గెలుపు దిశగా ఉండాలని, చీరాలలో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య అన్నారు. పట్టణ పరిధిలోని ఎల్‌బీఎస్ నగర్ తదితర ప్రాంతాల్లో శనివారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కొండయ్య పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామి ముఖమండపానికి రూ.లక్ష విరాళం


విరాళాన్ని అందజేస్తున్న దాతలు

అద్దంకిటౌన్, ఏప్రిల్ 20 : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ముఖ మండపం నిర్మాణానికి దాతలు తమవంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం ప్రకాశం జిల్లా పొదిలి మండలం, తలమళ్ల గ్రామానికి చెందిన తెల్లమేఖల శ్రీనివాసులు, భార్య శివకుమారి దంపతులు 100116 రూపాయలు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మూడో రోజు 3 నామినేషన్లు

అద్దంకిటౌన్, ఏప్రిల్ 20 : రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అద్దంకి నియోజకవర్గం నుంచి పలు పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యరులలో పలువురు శనివారం నామినేషన్లు వేశారు. ఆర్‌వో టీవీ సునీల్‌కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా మందా జోసఫ్, పైరామిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి గుమ్మ సాంబశివరావు నామినేషన్ పత్రాలను ఆర్‌వోకు అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి నియోజకవర్గ అభ్యర్థి అడుసుమల్లి కిషోర్‌బాబు డమ్మీ నామినేషన్‌ను ఆర్‌వోకు శనివారం అందజేశారు.


మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న సీఐ శేషగిరిరావు

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

200 బాటిళ్లు స్వాధీనం

చీరాలటౌన్, ఏప్రిల్ 20 : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని శనివారం వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. జాండ్రపేటకు చెందిన సలగల జాన్సన్, దక్కుమళ్ల కల్యాణ్‌బాబు స్కూటీపై 200 క్వార్టర్ మద్యం సీసాలను తరలిస్తున్నారు. దీంతో సమాచారం అందుకున్న సీఐ సిబ్బందితో దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. రిమాండ్ నిమిత్తం న్యాయమూర్తి వద్ద ప్రవేశపెడుతున్నట్లు సీఐ శేషగిరిరావు తెలిపారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

విజయగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొత్తపేట(చీరాల), ఏప్రిల్ 20 : శ్రీనివాసకాలనీలోని విజయగణపతి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణం అనంతరం, మూడో రోజు ఏకాంతసేవ ప్రత్యేక పూజలకు భక్తుల ఆహ్వానం మేరకు వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్, గీత దంపతులు హాజరయ్యారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సత్యం, భారత్ ఇండస్ట్రీస్ అధినేత కొత్తమాసు పూర్ణ, సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వీ రమణమూర్తి, ఉపాధ్యాయులు శ్రవణం రెడ్డి, హరీష్, శ్యామ్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ

మార్టూరు, ఏప్రిల్ 20 : రోటరీ వ్యవస్థాపకులు పాల్ హారిస్ జయంతి శుక్రవారం రాత్రి ఎఫర్ట్ కార్యాలయంలో రోటరీ సభ్యులు 13 మంది మహిళా పారిశుధ్యకార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. తొలుత పాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తాళ్లూరి సాంబ శివరావు, జాష్టి సాంబ శివరావు, ఆంజనేయులు, షేక్ కాజా హుస్సేన్, రావి అంకమ్మ చౌదరి, సాంబశివరావు, అంజిబాబు పాల్గొన్నారు.

19 మంది వలంటీర్ల రాజీనామా

మార్టూరు, ఏప్రిల్ 20 : మండలంలోని మార్టూరు గ్రామానికి చెందిన 13 మంది, రాజుపాలెంకు చెందిన 6గురు వలంటీర్లు శనివారం రాజీనామా చేసినట్లు ఎంపీడీవో నితిన్ తెలిపారు. దాంతో మండలంలో రాజీనామాలు చేసిన వలంటీర్ల సంఖ్య 181కి చేరింది. మండలంలో 368 మంది ఉండగా 181 మంది రాజీనామా చేశారు.

కూకట్లపల్లిలో యువకుడి ఆత్మహత్య

బల్లికురవ, ఏప్రిల్ 20 : మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో శనివారం ఇప్పల సుబ్బారెడ్డి(35) యువకుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుబ్బారెడ్డి భార్య ఇంట్లో లేని సమయంలో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. యువకుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అప్పులు బాధలు భరించలేకే ఆత్మహత్య చేసుకొని ఉంటారని అంటుండగా, కొందరు కుటుంబ కలహాలవల్లని కొందరు అంటున్నారు.

మాయమాటలతో బంగారు వస్తువుల అపహరణ

ఇంకొల్లు, ఏప్రిల్ 20 : ఇంకొల్లులో ఇద్దరు వ్యక్తులు శని దోష పూజలు చేస్తామని మహిళకు మాయమాటలు చెప్పి, బంగారు వస్తువులను అపహరించారు. వివరాల్లోకి వెళితే.. యడవల్లి సాహిత్య ప్రైవేటు కంపెనీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు.వారి తల్లిదండ్రులు పనులకు వెళ్లగా, సాహిత్య ఒంటరిగా ఉన్న సమయంలో కాషాయ దుస్తులు ధరించి వచ్చిన ఇద్దరు శనిదోషం ఉందని పూజలు మొదలు పెట్టారు. ఒంటిమీద బంగారు వస్తువులన్నీ తీసి పసుపులో పెట్టాలని సూచించారు. సాయంత్రం అందులోనే ఉంచాలని కోరారు. ఆమెను 108 బియ్యం గింజలు లెక్కించాలని చెప్పి బంగారు ఉంగరం, చెవి దిద్దులతో పారిపోయినట్లు సాహిత్య ఇంకొల్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరావు తెలిపారు.

జూదరుల అరెస్ట్

పంగులూరు, ఏప్రిల్ 20 : మండలంలోని బూదవాడ గ్రామ ఎస్సీ కాలనీలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఎస్ఐ తిరుపతిరావు తన సిబ్బందితో బూదవాడ ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3,920 నగదును స్వాధీనం చేసుకున్నారు.